17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

05 శుక్రవారం, జులై 2024 పేజీలు: 08

## ఈ తరం యువతకు ఆదర్శనీయం

### అల్లూరి సీతారామరాజు : జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్



కడప, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధులు, మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఈ తరం యువతకు ఆదర్శనీయం అని.. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ స్పందన హాలులో స్టెప్ మరియు పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్‌తో పాటు.. స్టెప్ సీఈవో సాయి గ్రెస్, డిటిసి మీరా ప్రసాద్, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖాధికారి, మల్లికార్జున లు ముఖ్య అతిధులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ... నేటి సమాజానికి.. అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు ఆదర్శణీయం అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను మరువరాదని, ఆయన ధైర్య సాహసాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని.. ఆయన జరిపిన సాయుధ పోరాటం 4లో



# పెనగలూరు భూ దోపిడి బయటపడేనా!

పెనగలూరు భూ దోపిడి బయటపడేనా..?

రికార్డుల అవకతవకలపై ఇప్పటికైనా విచారణ జరిగేనా?

కబ్జాలు కాపాడుకునేందుకు టిడిపి నాయకుల వద్ద ప్రదక్షిణాలు

కబ్జా దారులను ప్రోత్సహించ వద్దంటున్న తెలుగు తమ్ముళ్లు

వైసిపి హయాంలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరగాలంటున్న ప్రజలు

గుప్పుమనకుండా చల్లార్చేందుకు ప్రయత్నాలు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలో గత ఐదేళ్లుగా జరిగిన ప్రభుత్వ భూముల భూ దోపిడీపై విచారణ జరపాలని పలువురు కోరుతుంటే, ఆ విచారణ జరగకుండా అసలు భూ దోపిడీ బయటికి రాకుండా టిడిపి నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు భూకబ్జాదారులు జోరుగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. వైసిపి హయాంలో వందలాది ఎకరాలు దోచుకుని, రికార్డులు కూడా తారుమారు చేసి ఎంచక్కా కోట్లాది రూపాయలను వెనకేసుకునీ, ఇప్పుడు ప్రభుత్వం మారిపోవడంతో తమకు ఎక్కడ చిక్కులు వస్తాయని తమకు అనుకూలమైన మార్గంలో టిడిపి అగ్ర నాయకులను ప్రసన్నం చేసుకుంటూ ఎలాగైనా తమ భూకబ్జాలు బయటకు రాకుండా ఉండేలా ప్రయత్నాలు జోరుగా కొనసాగుతున్నాయని పలువురు టిడిపి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైసీపీ నాయకుల వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, అనేక దాడులు కూడా ఎదుర్కొందామని ఇప్పుడు ప్రభుత్వం మారగానే తమపై దాడులు చేసిన వ్యక్తులే తమ అరాచకాలు ఎక్కడ బయటపడతాయయో అని టిడిపి గొడుగు కిందకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుండడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెనగలూరు మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో విలువైన ప్రభుత్వ భూములను వైసిపి హయాంలో కొందరు నాయకులు స్వాహా చేశారు. ఆ ప్రభుత్వ భూముల స్వాహా కి కూడా కొందరు అధికారులు కూడా 4లో

## ప్రభుత్వ స్థలంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు..!!

- రెవెన్యూ అధికారుల ఆదేశాలు బేఖాతర్ - నోటీసులు జారీచేసిన పట్టించుకోని వైనం

- తమ స్థలంలో ఇల్లు కడుతున్నారని మహిళ ఆత్మహత్యయత్నం..



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ స్థలంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ములకలచెరువు ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలం విషయమై వివాదం తలెత్తింది. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతుండడంతో రెవెన్యూ అధికారులు జారీ చేసిన నోటీసులను పట్టించుకోవడం లేదు. రెవెన్యూ అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. తమకు కేటాయించిన ఇంటి స్థలంలో మరో వ్యక్తి అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని పురుగుల మందు తాగి ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. వివరాల్లోకెళితే. ములకలచెరువు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రహరీ గోడ కొంత ప్రభుత్వ స్థలం ఉంది. ఆ స్థలంలో తనకు పట్టా ఇచ్చారని ఓ మహిళ కొన్ని రోజులుగా ఇంటి నిర్మాణం చేపట్టింది. ప్రభుత్వ స్థలం కు సంబంధించి ఎవరికి ఇంటి పట్టాలు జారీ చేయలేదని అక్రమ నిర్మాణము ఆపాలని రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయినా అక్రమ నిర్మాణం ఆగలేదు. ఈ క్రమంలో ఇటీవల అక్రమ నిర్మాణం ఆపాలని చెప్పగా తనపై దాడికి దిగారని విఆర్ఓ గంగాద్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ములకలచెరువు ఎస్ఐ తిప్పేస్వామి అక్రమ నిర్మాణం కడుతున్న మహిళపై కేసు కూడా నమోదు చేశారు. అయినా నిర్మాణం ఆపకపోవడంతో 8లో

## వాడీవేడిగా నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశం



వార్త 4 లో

# కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి: డివైఎఫ్ఐ



బద్వేలు మేజర్ న్యూస్: కేంద్రంలో నీట్ పరీక్ష ఫలితాల లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకోవా లని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాలు ఇచ్చినటువంటి పిలుపు బద్వేలు పట్టణం రూరల్ ప్రాంతాల లో విజయవంతం అయ్యాయని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అన్నారు ఈ విద్యాసంస్థలు బందుకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఈ బందుకు సకరించి నటువంటి విద్యాసంస్థల అధినేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భం గా చిన్ని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హయాంలో ఇప్పటికే 65 సార్లు పేపర్లు లీకేజ్ అయ్యాయి అన్నారు. ఇది లీకుల ప్రభుత్వమని కొనియాడారు. లక్షలాది మంది విద్యార్థులు భవిష్యత్తుకు ప్రశ్నార్థకంగా మారిన తీరును నిరసిస్తూ దేశవ్తంగా అన్ని సంఘాలు బందుకు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డివై ఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె మస్తాన్ షరీఫ్ గంగనపల్లి నాగార్జున ఉపాధ్య క్షుడు యువరాజ్ బద్వేలు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ముడుమాల ఓబుల్‌రెడ్డి ఉప్పులూరు బాలగురయ్యా ఉపాధ్యక్షులు శంకర్ పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ జయప్రదం

పోరుమామిళ్ల మేజర్ న్యూస నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్ష నిర్వహిం చడంలో విఫలమైందని ఎన్నో అవకతవకలతో బాధ్యత రహితంగా పరీక్షలు నిర్వహిం చడం బాధాకరం అని, నీట్ పరీక్షలో జరిగిన అవకతవక లను కేంద్ర ప్రభుత్వం ఇప్పటి కైనా సిగ్గు వదిలి నీట్ పరీక్షపైన సమగ్రమైన విచారణ జరిపి నిందితులకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నీట్ ఎగ్జామ్ రాసిన బాదితులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహించారు. నీట్ లాంటి పేదలకు ఊరట కలిగించే పరీక్ష లను ఇలా అవకతవకలతో జరపడం ప్రభుత్వాలకు సిగ్గుచేటని, అధికారంలోకి వస్తే కేంద్రం మెడలు వంచుతాం అనే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ఇప్పుడు తను చేస్తున్న పనుల కు సంబంధం లేదని, అలాగే నీట్ పరీక్ష పై ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క మాటైనా మాట్లాడిన పాపాన పోలేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమగ్ర విచారణ జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నీట్ పరీక్షను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో నిర్వహించు కునే విధంగా జీవోలను పాస్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, సుమంత్, నాని, కిషోర్, సిద్దు,వంశీ, చారీ, సుభాన్, హరి ప్రేమ్ పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ జయప్రదం



కలసపాడు మేజర్ న్యూస్ : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్ష నిర్వహిం చడంలో విఫలమైందని ఎన్నో అవకతవకలతో బాధ్యత రహితంగా పరీక్షలు నిర్వహించడం ఎంతో బాధాకరం అని, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా సిగ్గు వదిలి నీట్ పరీక్ష పైన సమగ్రమైన విచా రణ జరిపి నిందితులకు చట్టపరమైన తగిన చర్యలు తీసుకోవాలని, నీట్ ఎగ్జామ్ రాసిన బాదితులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, అసమర్థత సంస్థలను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తూ బంద్ చేయడం జరిగింది. నీట్ లాంటి పేదలకు ఊరట కలిగించే పరీక్షలను ఇలా అవకతకులతో జరపడం ప్రభుత్వాలకు సిగ్గుచేటని అధికారంలోకి వస్తే కేం ద్రం మెడలు వంచుతాం అనే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ఇప్పుడు తను చేస్తున్న పనులకు సంబంధం లేదని, నీట్ పరీక్ష పై ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క మాటైనా మాట్లాడిన పాపను పోలేదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమగ్ర విచారణ జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నీట్ పరీక్షను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో నిర్వహిం చుకునే విధంగా జీవోలను పాస్ చేయాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తు న్నాం. కార్యక్రమంలో మండల నాయకులు, సుమంత్, నాని, కిషోర్, సిద్దు,వంశీ, చారీ, సుభాన్, హరిప్రేమ్ పాల్గొన్నారు

# మన్యం వీరునికి ఘన నివాళులు అర్పించిన పెన్షనర్స్



బద్వేలు మేజర్ న్యూస్: స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఆంగ్లేయ గుండెల్లో దడదల లాటించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని బద్వేలు పెన్షన్ కార్యాలయంలో అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి అన్నారు. గురువారం అల్లూరు సీతారామరాజు 127 జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో పోరాట ప్రతిమ పొందిన మహనీయులలో అల్లూరి సీతారామ రాజును ఒకడని ఆయన ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పెరిగే తీసిన మహ నీయుడని అటువంటి కార్యక్రమాలను జరుపుకోవడం మన కర్తవ్యం అన్నారు అల్లూరి సీతారామ రాజు మన్నెం వీరుడని ఆయన చేసిన పోరాటమే స్వాతం త్రానికి పునాది అయిందని అన్నారు. కార్యక్రమంలో పెన్షన్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు గడి పుల్లంరాజు అసోసియేట్ అధ్యక్షులు గంజిగుంట పుల్లయ్య కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య కోశాధికారి గంగన్న ఆర్గనైజింగ్ కార్యదర్శి ముండ్ల పాటి పిచ్చయ్య ఉపాధ్యక్షులు ప్రసాద్ సుబ్బరాయుడు నరసరాజు చిన్న రాయుడు శ్రీనివాస్ రెడ్డి రామకోటి రాజు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీకీ కారణమైన ఎన్టీఏ ఏజెన్సీని రద్దు చేయాలి



మదనపల్లె, మేజర్ న్యూస్ : ఐక్య విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మదనపల్లిలో బందును నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజీలో భాగమైన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీ నామా చేయాలని నీటి పరీక్ష లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలని ఐక్య విద్యార్థి సంఘాల జాతీయ సమితి పిలుపు మేరకు స్థానిక మదనపల్లి నియో జక వర్గ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బందుకు సహకరించాయన్నారు.నీట్‌పరీక్ష వల్ల నష్టపోయిన విద్యార్థులకు నష్టపరి హారం చెల్లించాలని, నీట్ పరీక్ష విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తి అర్హతలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో నీటి పరీక్షను నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగిం చాలన్నారు. ముంబై ఐఐటి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు నిర్బంధాలను యూనివర్సిటీలో ప్రజాస్వా మ్యాన్ని అణిచివేత చర్యలు ఆపాలని,దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేతను ఆపాలన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కోశాధికారి వినయ్, మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కమలాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విష్ణు ఉదయ్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళకు రక్తదానం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ బద్వేల్ నియోజక వర్గంలోని డిసి గోవింద రెడ్డి యువసేన ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని ప్రసాద్ హాస్పిటల్‌లో దమన పల్లె గ్రామానికి చెందిన మహిళకు అత్యవస రంగా రక్తం అవసరం కాగా, విషయం తెలిసిన వెంటనే పోరు మామిళ్ళకు చెందిన దెయ్యాల కిషోర్ రక్తదానం చేశా డు. ఇప్పటికీ కిషోర్ 13 సార్లు రక్తదానం చేయడం జరిగింది. కిషోర్‌ను మహిళ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామలలో వైద్య శిబిరం నిర్వహించండి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: గ్రామాలలోనీ నిరక్షరాసులు అభాగ్యుల కోసం గ్రామాలలో వైద్య ఆరోగ్య శిబిరా లు నిర్వహించి నిరుపేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించి మందులను పంపిణీ చేసి పేదల ఆరోగ్య సంరక్షణకు తోడ్పడాలని బిజెపి నాయకులు జయభారత్ రెడ్డి ఓబులవారిపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గురుమహేష్‌ను కోరారు. ఈ సందర్భంగా సాను కూలంగా స్పందించిన డాక్టర్ గురుమహేష్ ఎప్పుడు మెడికల్ క్యాంపులు అవసరమైన తమ దృష్టికి తీసుకువస్తే అవసరమైన మేరకుపై అధి కారుల దృష్టికి తీసుకువెళ్లి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు.

# స్వామి వివేకానంద జీవితం నేటి యువతరానికి స్ఫూర్తి

## ఏబీసీ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



మదనపల్లె, మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద నేటి యువతరానికి స్ఫూర్తి అని ఏబీసీ ఫౌండేషన్ అధ్యక్షులు మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సొసైటీ కాలనీ లో మునిసిపల్ పార్క్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి ఆయన వర్ధంతిని పురస్కరించుకొని మదనపల్లి రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యుగంధర్ ఆచారి,లయన్స్ హాస్పిటల్ అంజిలతో కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ ప్రపంచ మహా మేధావి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. అయన అడుగు జాడల్లోనే భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీ యుడు స్వామి వివేకానంద అని కొనియాడారు.స్వామి వివేకానంద ఇచ్చిన సందేశాలకు విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ముప్పై తొమ్మి ది సంవత్సరాలు మాత్రమే జీవించినప్పటికీ భారతదేశ ఖ్యాతిని, భార తీయ సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన వ్యక్తి స్వామి వివేకా నంద అన్నారు. భారతదేశంతో పాటు పాశ్చాత్య దేశాలలోనూ తన గురువు రామ కృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణమిషన్, రామకృష్ణ మఠాల ను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారని గుర్తు చేశారు.

# వంగవీటి రంగా వ్యక్తి కాదు... మహాశక్తి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా చిట్వేలి మండలం దివంగత వంగ వీటి రంగా ఒక వ్యక్తి కాదని ఒక మహా శక్తి అని కూటమి నాయకులు మాదాసు నరసింహ ఉప్పలపాటి శివప్రసాద్‌గొబ్బిళ్ళ చంగల్ రాయుడు బొంతల నాగేశ్వర రావు అన్నారు. రంగ 77వ జయంతి సందర్భంగా రైల్వే కోడూరులో శ్రీకృష్ణదేవ రాయ విగ్రహం నందు రంగా చిత్రపటానికి ఘన నివాళుల అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగా ఒక సామాజిక వర్గానికి చెందిన నేత మాత్రమే కాదని బడుగు బలహీన వర్గాల వెన్నంటి ఉండి వారికి అండగా నిలిచారని తెలిపారు చిరంజీవిగా ఎప్పుడు ప్రజల గుండెల్లో చిరకాలం జీవిస్తూనే ఉంటారని అన్నారు. వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో శ్రీకరపు ప్రకాష్ సవరం సాయి యానాది రాజు సాయం శ్రీధర్ మల్లెం హేమంత్ సింగిరి రాజా పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాలలో అధికారుల ఆకస్మిక తనిఖీలు

## రూ.5.4 లక్షల విలువైన కాల్షియం నైట్రేట్ అమ్మకాల నిలుపుదల



మదనపల్లె,మేజర్ న్యూస్ : నాణ్యమైన విత్తనాలు ఎరువులను రైతులకు అందించడం కొరకు గురువారం మదనపల్లి మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నాగప్రసాద్ పేర్కొ న్నారు. పీలేరు సహాయ వ్యవసాయ సంచాలకులు రమణ రావు ఆధ్వర్యం లో ఆకస్మిక తనిఖీలు కొనసాగాయి.రైతులకు నాణ్యమైన ఎరువులు,విత్తనాలు ఎమ్మార్పీ ధరలకే అందించాలని ఏవేని నకిలీలు అమ్ముతున్నట్లు విచారణలో తెలిసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అలాగే ఎప్పటి కప్పుడు వారి అమ్మకపు రిజిస్టర్లను అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. తనిఖీలలో భాగంగా 10 టన్నుల కాల్షియం నైట్రేట్ ఎరువు విలువ 5.4 లక్షల కు అమ్మకపు నిలుపుదల ఆదేశాలు జారీ చేశారు. అనాధీకృత సంస్థల ఎరు వులు, విత్తనాలు ఏవైనా అమ్మకానికి ఉంచితే వెంటనే సంబంధిత స్టాకు సీజ్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టబడుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో మదనపల్లె మండల వ్యవసాయాధికారి నాగప్రసాద్ పాల్గొన్నారు.

## బోధనా సామర్థ్యాన్ని పెంచేందుకు టీచ్ టూల్



రాజంపేట. మేజర్ న్యూస్ రాజంపేట ఉపాధ్యాయుల్లో బోధన సామ ర్థ్యాన్ని పెంచడానికి టీచ్ టూల్ నిర్వహిస్తున్నట్లు స్టేట్ టీచ్ టూల్ అబ్జర్వర్ సాయిరాం అన్నారు. గురువారం రాజంపేట మండలం కొత్త బోయిన పల్లె ఎస్.జె యస్ యం జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం డివిజన్ నుంచి ఎంపిక చేసిన 90 మంది ఉపాధ్యాయులకు నిర్వహించారు. నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ శిక్షణా కార్యక్రమంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా విద్యాబోధన సాగించడానికి అవసరమైన మెలకువలను నేర్పించనున్నట్లు తెలిపారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు కేటాయి స్తున్న సమయంలో ప్రతి నిమిషం విద్యార్థుల విద్యాభివృద్ధికి వినియోగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సాల్ట్ ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టులో భాగంగా టీచ్ టూల ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోర్స్ ఇన్చార్జి చక్రధర్, కోర్స్ డైరెక్టర్ భారతి, అర్పిలు శివరాం ప్రసాద్, రాజేష్, కృష్ణ, అశోక్‌కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు సంస్కారమూ అలవర్చుకోవాలి



రాజంపేట మేజర్ న్యూస్ రాజంపేట డిబిఎన్ పల్లి ప్రాథమిక పాఠశాల నందు గురువారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరి గింది. ఈ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజన్ సేవా సంస్థ అధ్యక్షులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. పాఠశాలకు వచ్చిన తర్వాత ఉపాధ్యాయులు వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారని కొనియాడారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలలో చదువుతూ మోడల్ స్కూల్‌కు ఎగ్జామ్‌కు రెండవ ర్యాంకు 27వ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్వర్ణలత, చంద్రారెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, సరస్వతి పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు 127వ జయంతి



నందలూరు మేజర్ న్యూస్ అండ్ బి సమీపంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి 127 వ జయంతి సందర్భంగా పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నందలూరు మండలం సర్పం చుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన్యం గుడిలో కొలువైన దేవుడు..

నెత్తురు మండే యువతకు ఆరాధ్యుడు...
బ్రిటిష్ సామ్రాజ్యాన్ని హడలెత్తించిన ధీరుడు...
తూటాలకు గుండెను ఎదురుపెట్టిన యోధుడు...
వందేమాతరాన్ని రణంగా మార్చిన శూరుడు...

దేశ ప్రజలకు స్ఫూర్తి స్వాతంత్ర్య విప్లవ వీరుడు.. భారతదేశ పౌరులందరికీ అల్లూరి సీతారామరాజు జీవితము ఒక ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డ్ కార్యదర్శి సయ్యద్ అమీర్. నందలూరు సర్పంచ్ మాడ పోతుల రాము భాజపాయువ నాయకులు గోపీనేని హిమగిరినాథ్ యాదవ్ తేదేపా నాయకులు షేక్ మౌలా పఠాన్ బీహార్ ఖాన్ తుమ్మాది శివకుమార్ శివ నరసింహులు తాటి సుబ్బరాయుడు రమణయ్య పాల్గొన్నారు.

## కువైట్‌లో గుండెపోటుతో వ్యక్తి మృతి

అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం లోని కొండూరు గ్రామం కొత్తకోటపాడు కాలనీకి చెందిన గంప చిన్న నరసింహులు కుమారుడు గంపచిన్నపెంచలయ్య 55 సం. జీవనోపాధి కోసం కువైట్‌కు వెళ్ళాడు దాదాపు 25 సంవత్సరాల నుండి ఇండియా నుండి కువైట్ కు వచ్చి వెళ్తూ ఉండేవారు కువైట్ లో గృహ నిర్మాణ పనుల వద్ద బుధవారం గుండె పోటు వస్తుందని తమ కుమారులకు వాయిస్ మెసేజ్ పెట్టి కువైట్ గ్రైన్ ఆదాన్ ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లిన ఆయన గురువారం గుండెకు సర్జరీ జరుగుతుండగా అకస్మాత్తుగా మృతి చెందారు. మృతదేహాన్ని నేడు ఇండియాకు తీసుకొచ్చేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు మృతుని సమీప బంధువు బత్తల వెంకటసుబ్బయ్య తెలిపారు.

## రైతులు పశువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ



పెద్దమండ్యం, మేజర్ న్యూస్ : పెద్దమండ్యం మండలములోని వెలిగల్లు పశు వైద్యశాలను మదనపల్లి పశు వైద్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సత్య నారాయణ గురువారం తనిఖీ చేశారు. అనంతరం ఆయన ఆసుపత్రిలో పలు రికార్డులు తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పాడిపశువుల్లో బొబ్బల వ్యాధి వ్యాపించడం జరుగుతుంది అని వాటి నివారణ కోసం టీకాలు వేయడము జరుగుతుంది అని అన్నారు పశువుల్లో బొబ్బల వ్యాధి వ్యాపించి పశువులకు జ్వరం రావడం, ఒళ్లుకు కనుతులు ఏర్పడం, కనుతులు నుంచి చీము కారడము వంటి లక్షణాలుంటాయి అని ప్రతి రైతు పశువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అయన తెలిపారు. అందువల్ల పాడిరైతులు తమ పశువులుకు టీకాలు వేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ రెడ్డి, డాక్టర్ ఊసమాన్ పశువైద్య సిబ్బంది బాబునాయక్, కె అమరనాథ్, సురేంద్రనాయక్, విశ్వనాధ్ దేవశ్రీ, షకీలా మధు, దేవేంద్ర, మహేష్ పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారుల ప్రత్యేక సమావేశం




గోపవరం మేజర్ న్యూస్: గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గోపవరం కార్యాలయంలో మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల ప్రత్యేక అధికారి ఎం.నాగరాజ అంశాల వారీగా సమీక్షించారు. సచివాలయ సిబ్బంది మండల స్థాయి అధికారులు సమయపాలన పాటించాలి. బయోమెట్రిక్ హాజరు తప్పని సరిగా వేయాలి. అన్ని రకాల రిజిస్టర్‌లు సక్ర మంగా నిర్వహించాలి. డయేరియా వ్యాధి ప్రభలుతున్న నేపథ్యంలో అన్ని పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్,అంగన్వాడి కేంద్రాలు, రెసిడెన్షియల్ పాఠశాలలలో పరిశుభ్రమైన తాగునీరు, పారిశుధ్యం ఉండాలి. వ్యక్తిగత శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రయో జన కర రీతిలో చేపట్టాలనే అంశంతో పాటు ఇతర అంశాలపైనా చర్చించారు. మండల వైద్యాధికారికి సూచించారు. గ్రామ, మండల స్థాయి ప్రొఫైల్స్ తయారు చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలి. కార్యక్రమంలో ఎంపిడిఓ రాధా కృష్ణన్, ఈఓ పీర్ఆర్‌డి హసీనా, మెడికల్ ఆఫీసర్ మురళీ కృష్ణ, హౌసింగ్ ఏఈ రామకృష్ణ, ఏఈపీఆర్ చిట్టిబాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ రవితేజ, ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి, ఉప తహసీల్దార్, ఉపాధి ఏపీవో విజయ, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారని సహాయ వ్యవసాయ సంచాలకులు బద్వేలు గోపవరం మండలాల ప్రత్యేకాధికారి ఎం నాగరాజు తెలిపారు.

## భారత న్యాయ సంహితలో మహిళలకు మరింత భరోసా



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం లోని ఎంపీడీఓ సభా భవనం లో భారత న్యాయ సంహిత 100రోజుల యాక్షన్ ప్లాన్‌పై గురువారం ఒక్క రోజు శిక్షణ ఐసీడీయస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సిబ్బంది మహిళా పోలీసులకు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా లీగల్ ప్రొబేషన్ ఆఫీసర్ సునీత రాజు ద్వారా ఇప్పించడం జరిగింది. ఈ సందర్భం గా సీఐ బాల మద్దిలేటి మాట్లాడుతూ భారత దేశంలో మహిళలకు అండగా ఉన్న ఇండియన్ పీనల్‌కోడ్ పేరును ప్రస్తుతం భారత న్యాయ సంహిత అనే పేరుగా మారుస్తూ 358 సెక్షన్‌లను 20 అధ్యాయాలుగా చేసి, 20నేరాలను అదనంగా చేర్చడం జరిగింది అని తద్వారా కేసులు సత్వర పరిష్కారం అయ్యే అవకాశం ఉండటంతో పాటు, బ్రిటిష్ కాలం నుండి అమలులో ఉన్న శిక్షలలో మార్పులు తెచ్చి భారత ప్రభుత్వం నేటి కాలానికి అనుగుణంగా మార్పులు చేర్పులు చేయడం జరిగింది. కొత్త చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఐసీడీస్ సీడీపీఓ శ్రీలత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలపైన ప్రతి ఒక్కరికి అవగాహనా కలిగి ఉండాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు అంగన్వాడీ సూపెర్వైజర్ పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం ఉండాలి

### విద్యాశాఖ అధికారి భారతి



తొండూరు మేజర్ న్యూస్ తొండూరు గ్రామంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాశాఖ అధికారి యన్ భారతి గురువారం పరిశీలించారు. మెనూ ప్రకారం చేసిన వంటలు రుచికరంగా ఉండడంతో మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులను అభినందించారు. అనంతరం అదే గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం చేశారు. అక్కడ కూడా వంట రుచిగా ఉండటంతో పథకం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి విద్యార్థులు ఉన్నారు

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అల్లూరి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్. దేశ చరిత్రలో అనగారిన వర్గాల ఆశా జ్యోతిగా అల్లూరి సీతారామరాజు మొదటి వారని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అన్నారు. గురువారం రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి వద్ద ఉన్న అల్లూరి విగ్రహం వద్ద 127వ జయంతి కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా నియో జకవర్గానికి చెందిన క్షత్రియ సంఘం అధ్యక్షులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అడవి బిడ్డలకు అండగా ఉంటూ విప్లవాన్ని ఏర్పాటు చేసి దేశ చరిత్రలో అల్లూరి నూతన అధ్యాయమని ఆమె అన్నారు. పీడిత జనంగాన్ని విప్లవ వీరులుగా తయారు చేసిన ఘనత అల్లూరికే దక్కు తుందని అన్నారు. కార్యక్రమంలో మాధవరం పోడు మాజీ సర్పంచ్ కంచి రాజు రామరాజు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్ రాజు,ఎన్ ఎస్ ఆర్, కొలవల సుబ్బరామిరెడ్డి, తిరుపతి శేఖర్, లక్ష్మీగారి గంగయ్య, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు, మాజీ టిడిపి అధ్యక్షులు వెంకట్రామ రాజు,రాజా, మాధవరం పోడు సంకేపల్లి చంద్రశేఖర్‌రాజు, మాధవరం పోడు సిరపరాజు మని పాల్గొన్నారు.

## రెడ్డికొట్టా ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసిన యంఈఓ నిర్మలమ్మ

కాశి నాయన మేజర్ న్యూస్ కాశి నాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల లో మండల విద్యా శాఖ అధికారిని నిర్మలమ్మ ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు ఈ సందర్భంగా పాఠశాల లోని పలు రికార్డులను పరిశీలించి నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థుల టీసీలను రికార్డులను విద్యార్థు విషయంపై వివరాలు తెలుసుకున్నారు. ఈ ఏడాదికి పాఠశాలలో చేరిన వారి వివరాలు ఇక్కడ నుండి ఇతర ప్రాంతాలకు టీసీలు తీసుకెళ్లిన వారి వివరా లను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా సామర్థ్యా న్ని పరిశీలించి ప్రతిపసుడిపిన విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రవీంద్రబాబు ఉపాధ్యాయులు దాదా పీర్ మహేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు బాలికల పాఠశాలను గురువారం జిల్లా ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు ఎంపీడీవో కోటీశ్వరావు ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. విద్యార్థుల వసతి సౌకర్యాలను మధ్యాహ్నం భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రమైన పరిసరాల్లో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. మరుగుదొడ్లు త్రాగునీరు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని హెడ్మాస్టర్లకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అల్లా బకాష్ ఇంజనీర్ అసిస్టెంట్ రమేష్ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రాంబాబు పాల్గొన్నారు

# వాడీవేడిగా నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశం

నిధుల దుర్వినియోగం పై విచారణ చేపడతామన్న ఎమ్మెల్యే మాధవి రెడ్డి - అభివృద్ధి పై వివరణ ఇచ్చిన కమీషనర్ ప్రవీణ్ చంద్

రక్తి కట్టించిన పాక సురేష్, రాచమల్లు బాల స్వామి రెడ్డి - పింఛన్లు పంపిణీకి నన్నెందుకు పిలువ లేదన్న ఉమాదేవి





కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశం వాడీవేడిగా జరిగింది ఇందులో కార్పొరేటర్లందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారైనప్పటికీ ఇందులో పాకా సురేష్, రాచమల్లు బాల స్వామి రెడ్డిలు గత తమ వైసిపి ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధిని సమావేశం ముందు పెట్టాల్సిందిపోయి ప్రతిపక్షపాత్రపోషించి సమావేశాన్ని రక్తి కట్టించారు వారికి ధీటుగా గతంలో జరిగిన నగర అభివృద్ధి పై కమీషనర్ ప్రవీణ్ చంద్ వివరణ ఇచ్చారు ఇందులో భాగంగా మేయర్ ఆధ్వర్యంలో నిధులు దుర్వినియోగం అయినట్లు తమ దృష్టికి వచ్చిందని దానిపై విచారణ జరిపి వెలికి తీస్తామని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు ఇందులో ముఖ్యంగా 2020-21,22,23 సంవత్సరాల కు చెందిన 14,15 ఫైనాన్స్ గ్రాంట్ కింద విడుదలైన నిధులు వాటి వినియోగం, జరిగిన అభివృద్ధి పనులను ఉద్దే శించి చర్చను లేవనెత్తారు అంతేకాకుండా నగరం లోని డ్రైనేజీ వ్యవస్థ మీద చర్చ వాడీవేడిగా సాగింది ముందుగా కడప ఎమ్మెల్యేగా తొలిసారి సమావేశంలో పాల్గొన్న మాధవి రెడ్డిని కార్పొరేటర్లందరూ రాజకీయా లకు అతీతంగా ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు అనంతరం అందరూ తమను తాము పరిచయం చేసుకున్నారు డిప్యూటీ మేయర్ షేక్ ముంతాజ్ బేగం అధ్యక్షతన సమావేశాన్ని ప్రారంభించారు అయితే ముగ్గురు కార్పొరేటర్లు వైసీపీ వారు అయినప్పటికీ ప్రస్తుతం తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చింది కనుక ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు అనిపించింది ఒక దశలో ఆ ముగ్గురు కార్పొరేటర్లు కమీషనర్ ను ఇరుకున పెట్టేందుకు ప్రయత్నించా లని చూశారు అయితే వారికి ధీటుగా కమీషనర్ ప్రవీణ్ చంద్ సంబంధించిన అధికారుల చేత వివరణ ఇప్పించారు ముఖ్యంగా నగరం లోని డ్రైనేజీ వ్యవస్థ, కాలువలు, రోడ్లకు సంబంధించిన పలు అంశాలను ఎమ్మెల్యే మాధవి రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు దీంతో ఎమ్మెల్యే మాధవి రెడ్డి జోక్యం చేసుకుని గతంలో మేయర్ ఆధ్వర్యంలో జరిగిన అవినీతి పై విచారణ చేపడతామని చెప్పారు ఇందులో భాగంగా గత 1వతేదీ వృద్ధులు, వికలాంగుల పింఛన్ల పంపిణీకి తననెందుకు పిలవలేదని 49 డివిజన్ కార్పొరేటర్ జి ఉమాదేవి ఎమ్మెల్యే మాధవి రెడ్డిని ప్రశ్నించారు దీంతో స్పందించిన ఎమ్మెల్యే నిన్ను పిలవడానికి అక్కడ జరిగింది పెళ్లి కాదని అసలు నిన్ను నిలవాల్సిన అవసరం లేదని చెప్పారు దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం ఎక్కువ అవుతుందన్న ఉద్దేశంతో కమీషనర్ జోక్యం చేసుకుని సమావేశంలో చర్చించా ల్సిన అంశాలను చెప్పాలని సూచించారు దీంతో సమావేశం మళ్లీ చర్చను ప్రారంభించింది నగర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని కార్పొరేటర్లు చెప్పగా కడప నగరానికి ప్రత్యేక స్థానం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు ఈ సమీక్ష సమావేశం లో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఇంజనీర్లు, కార్పొరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెనగలూరు భూ దోపిడి బయటపడేనా?

పూర్తి సహకారం అందించారు. అధికార పార్టీ నాయకుడు కాబట్టి అధికారులు కూడా నాయకులకు భయపడి ప్రభుత్వ భూములే కదా మనది ఏముంది పోయేదానికి అన్నట్లు వ్యవహరించడంతో, రెవెన్యూ కార్యాలయంలో ప్రత్యేక రికార్డులు తయారుచేసి ఎవరికి నచ్చినట్లు వారు వందలాది ఎకరాలను రికార్డుల్లో ఎక్కించుకున్నారు. ఇదే విషయంపై గతంలో అనేకమంది టీడీపీ నాయకులు రెవెన్యూ అధికారులను నిలదీసిన ప్రయోజనం మాత్రం శూన్యం. అలాగే నియోజకవర్గ నాయకులు కూడా అనేమార్లు భూకబ్జాలపై ధ్వజమెత్తినా ఫలితం లేకపోయింది. అయితే ప్రస్తుతం టిడిపి అధికారంలోకి వచ్చినా మరి సామాన్య కార్యకర్తలు, మండల స్థాయి నాయకులు భూ కబ్జాలపై విచారణ జరిపించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బలంగా కోరుచున్నారు. అయితే అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ఆర్సిపి నాయకులు ఎంత ధైర్యంగా వ్యవహరించే పరిస్థితి ఉందో ప్రభుత్వం మారినా కబ్జాదారులు అంతే ధైర్యంగా వ్యవహరిస్తుండడం చూస్తుంటే మరి వీరి వెనక సహకరిస్తుంది ఎవరా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పెనగలూరు మండలంలో ప్రభుత్వ భూములపై, స్థలాలపై విచారణ తెరిపితే వందల ఎకరాల భూమి, వందల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులు ఎలా అన్యాక్రాంతమయ్యాయి అనేది స్పష్టంగా బయటపడుతుంది. మరి టిడిపి ప్రభుత్వంలో పెనగలూరు మండలంలో జరిగిన భూకబ్జాలపై విచారణ జరుపుతారో లేక కబ్జాదారుల జిమ్మిక్కులకు తలొగ్గి ఎన్నికలు అయిపోయాయి ఇక కార్యకర్తల మాటలతో మనకేమి పని ఉంది అని వ్యవహరిస్తారో వేచి చూడాలి.

### రికార్డుల టాంపరింగ్లో పెనగలూరు రికార్డ్

రికార్డుల టాంపరింగ్లో పెనగలూరు మండలం రికార్డు సాధించింది. ఎవరికి తోచిన ప్రభుత్వ భూములను వారు దర్జాగా కబ్జా చేయడం, రెవిన్యూ కార్యాలయంలోకి వెళ్లి దర్జాగా రికార్డుల్లోకి ఎక్కించుకోవడం, ఇలాంటి రికార్డుల ట్యాంపరింగ్లో రాష్ట్రంలోనే పెనగలూరు మండలం గొప్ప రికార్డు సాధించి కబ్జాదాయులకు నెలవు మారింది. అది ఎంతలా అంటే ఒక రెవిన్యూ విలేజ్ లో ప్రభుత్వ భూమిని డీకేటి రిజిస్టర్ల ఒక రిజిస్టర్ ని తయారు చేసి వందల ఎకరాలను తమ పేరు మీద నమోదు చేసుకున్నారు అంటే మరి ఇక్కడ జరిగిన తంతు ఎలాంటిదో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి అప్పటి అధికారులు నాయకుల అధికారానికి భయప డో లేక వారి ఇచ్చే తాయిలాలకు ఆశ పడు వారి అడుగులకు మడుగులొత్తి ప్రభుత్వ భూ ములను ప్రైవేటు వ్యక్తులను యజమా నులుగా చేశారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇప్పుడైనా ప్రభుత్వ భూములను కాపాడి కబ్జాదారుల కోరల్లో నుంచి విలువైన భూములను కాపాడి అర్హులకు పంచిపెడితే ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి నిరూపించుకునే అవకాశం ఉంటుందని, అలాగే అనేకమంది భూకబ్జాదారుల దాడుల్లో ఇబ్బందులు పడ్డ టిడిపి నాయకులు కార్యకర్తలు ఆత్మగౌరవం కూడా నిలబడే అవకాశం ఉంటుందని, తమ ప్రభుత్వం వస్తే భూ కబ్జాదారుల భరతం పెడతాం అని శపథం చేసిన అనేకమంది టీడీపీ నాయకుల కార్యకర్తల మనోభావాలను కూడా గుర్తుచేసుకొని భూ కబ్జాలపై సరైన అధికారి ద్వారా విచారణ జరిపితే పెనగలూరు మండలంలో విస్తుపోయే నిజాలు బయటపడే అవకా శాలు మెండుగా ఉన్నాయని పలువురు తెలియజేస్తున్నారు. మరి ఇప్పటికైనా కబ్జా కోరల నుండి ప్రభుత్వ భూములకు విముక్తి కలుగుతుందో లేక కబ్జాదారుల మాయల్లో అధికార పార్టీ నాయకులు బందీలైపోతారో వేచి చూడాలి.



# ఈ తరం యువతకు ఆదర్శనీయం

మొదటిపేజీ తరువాయి

స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, అందుకోసం తన ప్రాణాలర్పించిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న విప్లవ వీరుడన్నారు. కేవలం 27 ఏళ్ల వయసులోనే చాలా వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొట్టి వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. ప్రతి ఏడాది జులై 4వ తేదీని అల్లూరి సీతారామరాజు జయంతిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిండం అభినందనీయం అన్నారు. అంతకుముందు సమావేశానికి ఆహ్వానిరైన ముఖ్య అతిథులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీవో వెంకట్రావు, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిడియస్ యు ఆధ్వర్యంలో అల్లూరి 127వ జయంతి వేడుకలు



కడప, మేజర్‌న్యూస్: నెత్తురు మండే విద్యార్థులుకు యువతకు ఆరాధ్యుడు దేశ స్వాతంత్రం కోసం స్వయం బ్రిటిష్ పరాయి పాలకులకు ఎదురొడ్డి నిలిచిన గొప్ప వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న అన్నారు. గురువారం నాడు కడప నగరంలోని పిడివస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో అల్లూరి సీతారామ రాజు 127వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ..పాలన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టి బ్రిటిష్ పాలకులతో పోరాడిన గొప్ప విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగం గొప్పదని ప్రజల హక్కుల కోసం స్వాతంత్ర్య పోరాటం కోసం కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు ఆయన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నారు. అల్లూరి సీతారామరాజుసంస్కృతం, విలువిద్య, గుర్రపుస్వారీలో మంచి ప్రావీణ్యం కలిగిన వీరుడు. అల్లూరి ఆశయానికి అనుగుణంగా విద్యార్థులు యువత స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలు, అక్రమాల పై పోరాడాలి అన్నారు. ఈ కార్యక్రమం లో పీడీఎస్యు నగర నాయకులు మనోజ్, ముబారక్ భాష, సందీప్,చరణ్,ఆసిఫ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మినుము పంట పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టి చదిపిరాళ్ళ గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.వి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సాగు చేసిన మినుము పంట పొలాలను సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాలలో మినుము పంటలో రబ్బరు పురుగు, తెల్ల దోమ, పచ్చ దోమ పురుగులు ఆశిస్తున్నాయని ఆ పురుగులు ఆకులపై సంచరిస్తూ నష్టం కలుగ చేస్తున్నాయని తెలియచేశారు, మినుము పంట 10-15 రోజుల వయసులో క్లోరోపైరిఫాస్ 2.5 ఎం ఎల్ లేదా అసిఫేట్ 1.5 గ్రామ్ లేదా మోనోక్రోటోఫోస్ 1.6 ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలియచేశారు, పురుగు ఉధృ తి ఎక్కువగా ఉన్నట్లయితే ఏమమెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు మరియు 19:19:19 ఎరువును 5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు, తెల్లదోమ, పచ్చ దోమ నివారణకు గాను అసిటామిప్రిడ్ 0.3 గ్రాములు లేదా ఇమిడా క్లోప్రిడ్ 0.3 ఎం ఎల్ లీటర్ నీటి కలిపి పంట తడిచేలాగా పిచికారి చేయాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మమత, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అల్లూరి సీతారామరాజు 127 జయంతి



రాజంపేట: మేజర్ న్యూస్ మన్యం వీరుడు విప్లవజ్యోతి స్వాతంత్ర సమరయోధుడు అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వారికి ఎదురొడ్డి స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన శ్రీ అల్లూరి సీతా రామరాజు 127 జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రతాప్ రాజు ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి బంగ్లా వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం ప్రధానకార్యదర్శి అబూబకర్ మండెం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, సుబ్బలక్ష్మమ్మ, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వ కార్యదర్శి రామనగర్ నరసింహ, కరీం,ఇన్చార్జ్ రామ గోవిందరాజు, తెలుగు ఉపాధ్యక్షులు జనార్దన్ రాజు, పార్లమెంటు బీసీ సెల్ కార్యదర్శి బోగమురళి, మండల పార్టీ ప్రధానకార్యదర్శి చెప్పలి కేశవ, చెర్లోపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు విజయరామరాజు, బూత్ కన్వీనర్లు రాజేంద్ర, సురేష్ రాజు, బాలసుబ్రమణ్యంరాజు, పీవీ నరసింహారావు, మురళి పాల్గొన్నారు.

## చదువుతోనే బంగారు భవిష్యత్తు

### శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ విద్యార్థిలుగా ఉన్నప్పుడే కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు ఎద గొచ్చుని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, మండల పరిధిలోని పెద్ద చెప్పాలి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుత్తా మారుతి మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన తండ్రి పుత్తా ఎల్లారెడ్డి కుమారుని జ్ఞాపకార్థంగా పదవ తరగతిలో మండల స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు 5500రూ, 5000రూ, 4500 రూపాయిలు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి చేతుల మీదగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుంచి చదువు ను అభ్యసించాలని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మరింత ప్రోత్సాహంగా వారి చదువుకు అండగా నిలిచి వారిని ప్రోత్సహిస్తూ బహుమతులు ప్రధానం చేయడం అభినందనీయమన్నారు, విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలని అన్నారు, విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకొని మీరు కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలన్నారు, ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగులు, షూస్, యూనిఫామ్, మధ్యాహ్నం భోజనంతో సహా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని విద్యార్థులంతా వాటిని వినియోగించుకోవాలన్నారు, తల్లిదండ్రుల కష్టానికి మీ ఉన్నత విద్య ఫలితం అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి కాకుం డా ఇష్టపడి చదవాలన్నారు, కార్యక్రమంలో ఎంఈఓ బేబీ, హెడ్మాస్టర్ ఓబుల్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు రాఘవరెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, టిడిపి నాయకులు ఓబులంపల్లి రవీంద్ర నాథ్‌రెడ్డి, భూమిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రెడ్డయ్య, సుధాకర్, సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

### ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య



చాపాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అయ్యవారిపల్లె సచివాలయం పరిధిలో రాజువారిపేట గ్రామంలో ప్రజలంతా మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య పేర్కొన్నారు. గురువారం రాజువారిపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అడల్ట్ బీసీజీ వాక్సినేషన్ ప్రోగ్రాంను సందర్శించి చేసి క్షయ వ్యాధి రాకుండ ప్రజలు బీసీజీ టీకాలు వేయించు కోవాలని తెలియజేశారు. రాఘవయ్య మాట్లాడుతూ మానసికంగా దృడంగా ఉన్నప్పుడు శారీరకంగా కూడ దృడంగా ఉంటారని తెలిపారు. తరవాత సూపర్‌వైజర్స్ సరస్వతీ, బాబురెడ్డి మాట్లా డుతూ మనోవైకల్యంతో ఇబ్బంది పడుతున్నవారు కడపలో రిమ్స్ వైద్య శాలలో మానసిక వైద్యానికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో యంఎల్ హెచ్‌పి ఉషా, ఏయన్‌యం సిందూ, ఆశాకార్యకర్త పార్వతి, అంగన్వాడీ కార్యకర్త ఝాన్సీ రాణి, అంగన్వాడీ ఆయా మల్లేశ్వరి పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభకు ఆ గ్రామం పుట్టినిల్లు

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అనేక విశిష్టతలకు నిలయమైన రాజుగుంట గ్రామం నియోజకవర్గంలోనే ముఖ్యమైన గ్రామంలో గుర్తింపు ఉంది రాజకీయ నాయకులు ఎవరైనా ప్రచారం ప్రారంభించాలంటే ఖచ్చితంగా రాజు గుంట గ్రామం పైనే దృష్టి ఉంటుంది కారణం రాజంపేట పార్లమెంటు నియోజకవర్గానికి కోడూరుని ఆ గ్రామం ఈశాన్యంగా ఉండటమేనని చెప్పవచ్చు ప్రభుత్వం ఏదో వస్తుంది చేస్తుంది అనేది ఆ గ్రామ ప్రజలు పట్టించుకోకుండా గ్రామ అభివృద్ధిలో ఎన్ఆర్ఐ కువైట్ రాజుగుంట వ్యక్తులు ముఖ్యమైన భూమిక పోషిస్తున్నారు దానికి తోడు ఆ గ్రామ ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన సర్పంచ్ నరసింహ ఎంపీటీసీ నాగార్జున గ్రామ అభివృద్ధికి తనదైన పాత్రలో పోషిస్తూ ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న ఆ సమస్యను కొన్ని గంటలలోనే తీర్చడం జరుగు తున్నదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ గ్రామంలో ఆచారి శంకరయ్య అనే ఓ వ్యక్తి గ్రామం ఆధ్యాత్మిక వైపు మరలడానికి కీలక పాత్ర పోషించాడని చెప్పవచ్చు ఎంతోమంది యువకులు ప్రజలు తీర్థయాత్రలకు వెళ్లాలని కోరిక ఆశ ఉంటుంది కానీ ఆచరణలో అది సాధ్యం కాదు కానీ ఆచార శంకరయ్య పట్టుదల ఆ గ్రామంలోని వందలాది మందికి కాశి ఇలాంటి పవిత్ర పుణ్యక్షేత్రా లను దర్శించే భాగ్యం కలిగింది గ్రామంలో ఉన్న యువకులందరిని ఏకతాటి పైకి తీసుకురావడంలో సర్పంచ్ ఎంపీటీసీలకు సహాయకారిగా ఉంటూ ఇలాంటి పవిత్ర పుణ్య కార్యక్రమాలకు ఆయన ముఖ్య భూమిక పోషిస్తాడు నేడు దాదాపు 50 మందికిపైగా ఆ గ్రామము నుంచి తీర్థయాత్రలకు బయలు దేరారు ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చడం లో ఆచారి శంకరయ్యది



అగ్రగామి పాత్ర అని చెప్పవచ్చు గ్రామము అభివృద్ధి చెందడంలో గల్ఫ్ ప్రాంతానికి జీవనోపాధి కోసం వెళ్లిన అక్కడ యువకులు చేస్తున్న కృషి అనితర సాధ్యమని చెప్పవచ్చు గ్రామ మధ్యలో దేవాలయ నిర్మాణంలో వారి పాత్ర చాలా గొప్పది అలాగే గ్రామ ముందు బాగాన పార్కులు నిర్మించడంలో గాని చూపిన చొరవ స్లాగనీయమైనది ఆ గ్రామ ప్రజా ప్రతినిధులు తమ దగ్గరికి సహాయం కోసం వచ్చిన శత్రువును కూడా సహాయం చేస్తూ ఉంటారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు హాస్పిటల్ విషయంలో కానీ తనకు కష్టం ఉంది తనకు సహాయం చేయండి అని ఎవరు అడిగినా లేదు అనరని గ్రామంలో మానవతా దృక్పథంతో బాధ్యతాయుతంగా గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర ముఖ్యమైనది

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



అట్లూరు, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని గురువారం అట్లూరు మండలంలో డెమొక్రటిక్ పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు డెమొక్రటిక్ పిఆర్టియును మండలంలోని ఉపాధ్యాయులు ఆదరిస్తున్నారని డెమొక్రటిక్ పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు రవిశంకర్, ప్రధాన కార్యదర్శి విద్యాధర్ తెలిపారు వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు ప్రభుత్వానికి వారికి ఉన్న సమస్యలను ఈ విధంగా తెలిపారు తల్లికి వందనం పథకాన్ని కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న 117 జీవోను రద్దు చేయాలని, ఉన్నత పాఠశాలలో విలీనమైన 3,4,5 తరగతులను వెంటనే తిరిగి ప్రాథమిక పాఠశాలలకు పంపాలని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 10 మంది దాటితే ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వారికి అవసరమయ్యే నోట్ బుక్స్ పలకలను ఇతర విద్యాసామాగ్రిని పంపిణీ చేయాలని ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో సమానంగా తెలుగు మాధ్యమం కొనసాగించాలని 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

## ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపిన భవన నిర్మాణ కార్మికులు




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రొద్దుటూరు ఏరియా సమితి అభినందనలు తెలిపారు. ఇసుక ఉచిత పాలసీని ప్రకటించడం జరిగినది అందుకు రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు ఆనంద దాయకం అందు వలన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర జరిగిన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రొద్దుటూరు ఏరియా సమితి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఏరియా ప్రధాన కార్యదర్శి పూసల చిన్న ఓబన్న (యేసోభ్) మాట్లాడుతూ మెన్నటి ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పెట్టిన విధంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును త్వరగా పునరుద్ధరించాలని ఆ బోర్డులో ఉద్యోగుల కొరతను తీర్చి మెరుగైన సౌకర్యాలను కల్పించాలని పెండింగు లో ఉన్న క్లైమూలను పింఛన్లను డెలివరీ క్లైమ్ లను పెళ్లి కానుకలను కార్మిక సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు అందేవిధంగా కల్పించాలని సిమెంటు ఇనుము ముడి సరుకుల ధరలను తగ్గించాలని కోరడమైనది. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి యేసోబు గౌరవ సలహాదారులు ఓబులేసు సలహాదారు వెంకటకృష్ణ మేస్త్రి బేల్దారి మేస్త్రిఓబులేసు పెయింటింగ్ మేస్త్రి చంద్ర కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రామచంద్రయ్యను కలిసిన రాష్ట్ర బిజెపి నాయకులు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం రాజకీయాలలో కురు వృద్ధుడు మంచితనం నిజాయితీ గల తెలుగుదేశం సీనియర్ నాయ కులు ఎమ్మెల్సీగా ఎన్నిక కాబోతున్న శ్రీరామ చంద్రయ్యను బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తొందరపు సుబ్బరాయుడు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకే పాటి వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేయడం జరిగింది బిజెపి నాయకులు మాట్లాడుతూ మంచి తనం సేవ చేయాలి అనే సంకల్పం ఉన్న వ్యక్తి రామచంద్రయ్య అని అలాంటి వ్యక్తిని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి గౌరవించడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని వారు తెలియజేశారు

## శ్రీ కోన మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న జెసి



లింగాల మేజర్ న్యూస్ : పార్నపల్లి గ్రామంలోని చిత్రావతి డ్యాం వద్దకు కడప జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ పార్నపల్లి గ్రామంలోని చిత్రావతి డ్యాం వద్దకు వచ్చి లేప్యు గెస్ట్ హౌస్ పైకి వెళ్లి పరిశీలించి అక్కడ నుండి పార్లపల్లి గ్రామ సమీపాన ఉన్న శ్రీశ్రీశ్రీ కోనమల్లేశ్వర స్వామి సన్నిధానంలోకి వెళ్లి స్వామివారికి అర్చనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పులివెందుల ఆర్డీవో బి కే వెంకటేశ్వర్లు, లింగాల ఎమ్మార్వో జె రాము కలసి జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్‌ని శాలువా కప్పి ఆయనను సత్కరించారు.

## వెనుకబడిన ప్రాంతాలు అభివృద్దే సంపూర్ణత అభియాన్ లక్ష్యం



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్‌ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టాయని డిఆర్‌డిఏ పిడి లక్కిరెడ్డిపల్లి మండల నోడల్ ఆఫీసర్ సత్యనారాయణ పేర్కొన్నారు సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 4వ తేదీ నుండి సెప్టెంబర్ నెల ఆఖరి వరకు భారతీయ రేఖ దిగువన నున్న వారి స్థితిగతులను 40 అంశాలపై ఆయా గ్రామాలకు కేటాయించిన అధికారులు పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓలు చక్రనాయక్,వెంకటసుబ్బయ్యప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## భారత్ బంద్ విజయవంతం: ఎస్ఎఫ్ఐ




జమ్మలమడుగు, మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ఈరోజు దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో విద్యాసంస్థలన్నింటినీ బంద్‌పిలుపునివ్వడం జరిగిందని ఈ సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్‌ను అన్ని విద్యాసంస్థలు ప్రకటించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ బాధ్యులు ఎ. వినయ్ కుమార్ తెలిపారు. అనంతరం జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ హై స్కూల్లో స్వచ్ఛందంగా బైకాట్ చేయడం జరిగిందని తెలిపారు ఎంతోమంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్క పేపర్ను లీకే చేయడం వాటి వలన విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లడం జరిగిందన్నారు అంతే కాకుండా ఈ నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని అలాగే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు కావున విద్యార్థులకు మెరుగైన న్యాయం చేయాలని వారు పోగొట్టుకున్న విద్యా సంవత్సరాన్ని తిరిగి మళ్ళీ రూపొందించే విధంగా వాళ్లకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి నీటి పరీక్షలు అన్నింటిని కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్పజెప్పాలని తెలియజేశారు. అంతేకాకుండా ఇంకో ఏ పరీక్ష పేపర్ లీక్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఏ యొక్క విద్యార్థి ఆత్మహత్యలు గురికాకుండా చూడాలని తెలియజేశారు కావున లీకేజ్‌కు పాల్పడినటువంటి వ్యక్తులను కఠినంగా శిక్షించి నష్టపరిహారం చెల్లించి ఇంకో మారు ఏక్కడే గాని ప్రశ్నా పత్రం పేపర్లు లీకేజ్ కాకుండా చూడాలన్నారు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఉన్నటువంటి రాష్ట్రాలలో అనేకమార్లు సెంట్రల్ పరీక్షలు రాసేటువంటి ప్రశ్నాపత్రాలు 65 సార్లు లీకేజ్ కావడం జరిగిందన్నారు. ఈ బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన సిఐటియు ట్రేడ్ యూనియన్ ఈ కార్యక్రమంలో సిఐటీయు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ ఎస్ ఎఫ్ ఐ పట్టణ నాయకులు పవన్ శ్రీనాథ్ హేమంత్ రాజు చింటూ హర్ష నాగేంద్ర తదితరులు విద్యార్థులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## సీతారామరాజు జయంతి రాష్ట్ర పండుగగా గుర్తించడం హర్షనీయం ఎఫ్ఆర్వో




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలుగుజాతి ముద్దుబిడ్డ, విప్లవ వీరుడు, బ్రిటీష్ వారిని గడగడ లాడి%శీ%చిన మన్యం దొర స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి వేడుకలు కడప డీఎఫ్ఓ సందీప్ రెడ్డి ఆదేశాల మేరకు పొరుమామిల్ల రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జయంతి "రాష్ట్ర పండుగ"గా గుర్తించడం గొప్ప శుభ పరిణామం అన్నారు. అతి చిన్న వయసులోనే బ్రిటీష్ వారిని ఎదిరించిన వీరుడి గా చరిత్రలో నిలిచాడని కొనియాడారు. ముందుగానే పోలీస్ స్టేషన్ కి మిరపకాయ టపా ద్వారా దాడి చేస్తానని చెప్పి అన్నవరం,నర్సీపట్నం,అడ్డతీగల,చింతపల్లి పోలీస్ స్టేషన్ లో దాడిచేసి తుపాకులు ఎన్ని తీసుకున్నని డైరీ లో రాసి సంతకం పెట్టి తీసుకెళ్లిన గొప్ప ధైర్యశాలి మన అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు రమణ, రమణయ్య సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు బీట్ అధికారులు కరుణాకర్, రామాంజినేయులు, భారతి, మల్లికార్జున,చరణ్ మరియు డాగ్ స్క్వాడ్ హాసన్ బాషా, గురయ్య ఆఫీస్ సిబ్బంది, ప్రొటెక్షన్ ఫోర్స్ పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా



బద్వేలు మేజర్ న్యూస్: అల్లూరి సీతారామ రాజు 127 వ జయంతి సందర్భంగా బద్వేలు మున్సిపాలిటీ ఆఫీసు నందు బుధవారం ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో బద్వేలు శాసన సభ్యురాలు డా.దాసరి సుధా పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాట చేసిన భారతీయ విప్లవ కారుడు అని కొనియడటం జరిగింది. అణగారిన గిరిజన ప్రజల ఆకర్షణీయమైన నాయకుడిగా ఎదిగాడు అదేవిధంగా వారు సాయుధ పోరాటం మరియు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటానికి గుర్తుగా వై. యస్. ఆర్. సి. పి. ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మా నాయకుడు జగన్ మోహన్ రెడ్డి వారి పేరుతో అల్లూరి సీతారామరాజు అని ప్రత్యేకంగా జిల్లా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలపడం జరిగింది. కావున యువత అందరూ వీరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,కమిషనర్ కృష్ణ,మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు సుందరరామి రెడ్డి,కన్వీనర్ యద్దారెడ్డి, ప్రభాకర్ రెడ్డి,కౌన్సిలర్స్ ఓబుల్ రెడ్డి,రమేష్ బాబు,రమణ,నాయకులు చెన్నాకృష్ణ రెడ్డి, రఘురాంరెడ్డి,వెంకట సుబ్బారెడ్డి,మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలు బంద్ విజయవంతం




రాజంపేట. మేజర్ న్యూస్: రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం విద్య సంస్థల బంద్‌ను ఎస్ఎఫ్ఐ, పి.డి.యస్.యు నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవేటు, ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజ్ పై అవకతవకల పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించి, నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలని, ఎన్‌టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ విద్యార్థుల పట్ల ఎన్‌టీఏ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైనట్టుగా తెలిపారు. నీట్ పరీక్షలో పేపర్ లీక్ అవకతవకలు జరిగాయని దేశ మంతా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యాన్ని మరవక ముందే.. మొన్న దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజీసి- ఎన్ఎటీ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడాడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షలో మొత్తం 23 లక్షల 33 వేల 297 మంది, యుజీసి-ఎన్ఎటీ పరీక్షలో మొత్తం 11 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని, యుజీసి %-% ఎన్ఎటి రద్దు చేయడం వెనుక నీట్ అవకతవకలను మరిపించడం కోసమేననే అనుమానాలు కలుగుతున్నాయని ఆరోపించారు. నీట్, యుజీసి %-% ఎన్ఎటీ పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జ్ చేత న్యాయ విచారణ జరిపించా లన్నారు. పరీక్ష కుంభకోణంకు బాధ్యత వహిస్తూ వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని, కేంద్ర పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజెప్పాలని ఆయన అన్నారు.

## పత్తి పంట ను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి సునీల్ కుమార్ రెడ్డి

### పత్తి పంటలో రసం పీల్చే పురుగులు వాటికి నివారణ చర్యలు



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక గొంధిపల్లి వద్ద సాగులో ఉన్నటువంటి ప్రత్తి పంటను వేముల మండలం ఇన్‌ఛార్జి మండల వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి గురువారం ఉదయం పరిశీలించారు. ప్రత్తి పంటలను పరిశీలించి ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ పంట ప్రస్తుతం 70-90 రోజుల లోపు సాగు దశలో ఉంది అని, ప్రస్తుత వాతావరణం లో, బెట్ట పరిస్థితులు,పొడి వాతావరణం ఉండటం వల్ల రసం పీల్చే పురుగులు అయిన తామర పురుగులు, నల్లి, పచ్చ దోమ,తెల్ల దోమ, ఉధృతి ఎక్కువగా ఉందని వారు గమనించినట్లు తెలిపారు. కావున పిఫ్రోనిల్, డైపెంతూరాన్,ఫ్లోనికమిడ్ వంటి మందులు తగు మోతాదులో వాడటం వల్ల తెగుళ్ళు తగ్గుతాయి అని అన్నారు. ప్రస్తుతం పంట దశలో మెగ్నీషియం ఆవశ్యకత ఉంటుంది కాబట్టి పిచికారి చేసేటప్పుడు మెగ్నీషియం సల్ఫేట్ కూడా కలిపి పిచికారి చేయడం వల్ల పంట కి మంచి ఉపయోగం ఉంటుంది అన్నారు. ఎవరికైనా పంట సాగులో ఏదైనా సలహాలు కావాలంటే తమ కార్యాలయం వద్ద సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వి. కొత్తపల్లి ఆర్.బి.కె అసిస్టెంట్ లక్ష్మీదేవి, రైతులు ఉన్నారు.

## వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలి : ఏఐటీయూసీ



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : ప్రజలకు అందుబాటులో ఉండి వారి సంక్షేమం గురించి పనిచేస్తున్న వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలని. రాజీనామా చేసిన వారిని సైతం తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు మిడతూర్ ప్రసాద్ కోరారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ . ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వలంటీరు వ్యవస్థను రద్దు చేస్తే పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వలంటీర్లను విధుల్లోకి తీసుకుని వారికి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ అమలు నుంచి ఇప్పటి వరకు వారికి ఎటువంటి విధులు అప్పగించలేదని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో వలంటీర్ల కృషి కీలకమైందని, కరోనా సమయంలోనూ సేవా కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని నాయకుల ఒత్తిడితో లక్షకు పైగా వలంటీర్లు రాజీనామా చేశారని తెలిపారు. వలంటీర్లకు రూ.10 వేలు ఇస్తామని చెప్పిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోవాలని కోరారు. వాలంటరీ అత్యధిక మంది యువతే ఉన్నారని, వారికి అన్యాయం చేయొద్దని అన్నారు. విధుల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

## వివేకానందుడిని ఆదర్శం తీసుకోవాలి

### పాపిజెన్ని రామకృష్ణారెడ్డి



కాశినాయన, మేజర్‌న్యూస్ : స్వామి వివేకానందుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఓబులాపురం సమీపంలో గల సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో స్వామి వివేకానంద 122 వ వర్ధంతిని నిర్వహించారు. ఆశ్రమం నిర్వాహకులు, ఆశ్రమవాసులు వివేకానంద విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానందుడి ఆశయాలను శ్వాసగా తీసుకుని సేవనే పరమావధిగా, సమాజహితమే తమ అభిమతంగా గత 14 సంవత్సరాలుగా దాతల సహకారంతో వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో రకాల సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. నేటి యువతరం సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్రీలక్ష్మి రెడ్డి, నాగభూషణం, శేషగిరిరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందులలోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల"లో "మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి" కార్యక్రమం గురువారం 04 జులై జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి అసోసియేట్ డీన్ శ్రీమతి అరుణ మరియు అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు శ్రీ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు శ్రీ అల్లూరి సీతారామరాజు గురించి క్లుప్తంగా కార్యక్రమంలో మాట్లాడారు. ఇంచార్జి అసోసియేట్ డీన్ శ్రీమతి అరుణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పోరాటపటిమ మన అందరికి స్ఫూర్తి అని అన్నారు, విద్యార్థులు కూడా తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగి లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులనుద్దేశిస్తు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి అసోసియేట్ డీన్ శ్రీమతి అరుణ, అధ్యాపకులు డాక్టర్. జయమ్మ, డాక్టర్. రాజేష్, డాక్టర్. కీర్తి రెడ్డి, డాక్టర్. సాయి శ్రీనివాస్, డాక్టర్.జాకీర్ బాషా, డాక్టర్. రాజశేఖర్, కె. సుబ్బారెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి, కళాశాల సిబ్బంది కవిత, సుధారాణి, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి, రోశయ్య జయంతి వేడుకలు

వేంపల్లె, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు, రాజకీయ భీష్మాచార్యుడు కొణిజేటి రోశయ్య ల జయంతి వేడుకలను మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఘనంగా నిర్వహించారు. గురువారం వేంపల్లెలో వారి చిత్రపటాలకు పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ విశాఖ మన్యం ప్రాంతంలో గిరిజనులపై ఆర్థిక, సాంఘిక, రాజకీయ దోపిడీ సాగిస్తున్న ఆంగ్లేయులకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటం చేసి అసువులు బాసారన్నారు. ఆయన త్యాగమయ జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకమన్నారు. అలాగే కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్ గా చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, రవి, ఆరుశేర్ల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ వారిని ఎదురొడ్డి నిలిచిన ధీరుడు అల్లూరి సీతారామరాజు :ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు గురువారం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అల్లూరి సీతారామరాజు127వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటీష్ పాలకులకు ఎదురొడ్డి నిలబడిన విప్లవవీరుడు, ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన నాయకుడు మన అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలు ఎల్లప్పుడూ గుర్తుండిపోయేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్పిపి మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ పంగా, మాజీ ఉప సర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, పిచ్చిరెడ్డి, వార్డు నెంబర్ హుస్సేన్ పీర, జడ్పీహెచ్ విద్యా కమిటీ చైర్మన్ చిన్న గురప్ప, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమాజాన్ని రాహుల్ క్షమాపణ చెప్పాలి

## హిందూ ఐక్యవేదిక నేతలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హిందూ సమాజాన్ని క్షమాపణలు చెప్పాలని వేంపల్లె హిందూ ఐక్యవేదిక నేతలు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో రాహుల్ చిత్రపటాన్ని కాల్చి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి. సుష్మా మాట్లాడుతూ రాహుల్ గాంధీ హిందూ సమాజం మొత్తం హింసాత్మకం అంటూ.. కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారన్నారు. ఇది హిందువుల మనోభావాలను అవమానించడమే అన్నారు. పార్లమెంటులో ప్రజా సమస్యలపై పోరాడకుండా, లేని సమస్యలు సృష్టించి, దేశానికి చెడ్డపేరు తేవడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి హరిప్రసాద్, సునీల్, దొంతు సుమన్, వినోద్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి, వంగవీటి రంగా యువతకు స్ఫూర్తి

## జనసేన కో ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర సమరయోధుడు మన్యం దొర అల్లూరి సీతారామరాజు మరియు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగాలు నేటి యువతకు స్ఫూర్తి ప్రదాతలని జమ్మలమడుగు జనసేన కో ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున, జనసేన నేత వనం గురుకుమార్, వంగవీటి రాధా రంగా మిత్ర మండలి కడప జిల్లా అధ్యక్షులు అమ్మినగారి మురహరి రాయల్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నల్లంశెట్టి నాగార్జున మాట్లాడుతూ నేటి సమాజం కోసం ప్రాణాన్ని తృణప్రాయంగా త్యజించి, తాము నమ్మిన సిద్ధాంతాల కోసం చావుకు ఎదురెళ్ళి పోరాడిన ఇద్దరు తెలుగువీరుల జయంతి ఒకే రోజు కావడం ఆనందించతగ్గ విషయం అన్నారు. ఒకరేమో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని భరత మాత దాశ్యశృంఖలాల నుండి విముక్తి కోసం పోరాడిన వీరుడైతే మరొకరు చంపుతారని తెలిసి తనప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన ధీరుడన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ పవన్ కుమార్,కాటమరాయుడు, వినయ్, సుధాకర్, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి



రాజంపేట, మేజర్ న్యూస్ : రాజంపేటలోని ఆర్అండ్‌బి బంగ్లా దగ్గర ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి 127వ జయంతి సందర్భంగా పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్‌చార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన్యం గుడిలో కొలువైన దేవుడు, నెత్తురు మండే యువతకు ఆరాధ్యుడు, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని హడలెత్తించిన ధీరుడు, తూటాలకు గుండెను ఎదురుపెట్టిన యోధుడు, వందేమాతరాన్ని రణంగా మార్చిన శూరుడు, దేశ ప్రజలకు స్ఫూర్తి స్వాతంత్ర్య విప్లవ వీరుడు, భారతదేశ పౌరులందరికీ అల్లూరి సీతారామరాజు జీవితము ఒక ఆదర్శం తన అనుకున్న లక్ష్యం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారి పైన పోరాడిన గొప్ప యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్టపోగుల ఆదినారాయణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ. పాపయ్య రైల్వే కోడలు అసెంబ్లీ ఓ కన్వీనర్ గాజుల శ్రీనివాసులు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ. హరి ప్రసాద్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అతిసార నిర్మూలనకు శుభ్రతే కీలకం

## హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నీషా



వేంపల్లె, మేజర్‌న్యూస్: అతిసార వ్యాధి నిర్మూలనకు శుభ్రతే కీలకమని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్యకేంద్రం హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నీషా సూచించారు. గురువారం మండలంలోని తాళ్లపల్లె ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అతిసారపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సురక్షిత తాగునీరు, పారిశుధ్యం, వ్యక్తిగత శుభ్రత, ఆహార పరిశుభ్రత, హ్యాండ్ వాష్ తదితర వాటిని పాటిస్తే అతిసార వ్యాధిని నిర్మూలించవచ్చున్నారు. అందుకు తల్లిదండ్రులు కూడా అతిసార రహిత సమాజాన్ని నిర్మించి, తమ పిల్లల ఆరోగ్య బద్రతకు సహకారం అందించాలని కోరారు. అలాగే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, లక్షణాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు రెడ్డి, సూపర్వైజర్ అరుణాదేవి, ఏఎన్ఎం జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

# చివరి రోజు భాగవత పఠనం



సింహాద్రిపురం మేజర్‌న్యూస్: సింహాద్రిపురం మండలం కసనూరు గ్రామంలో శివాలయంలో గురువారం చివరి రోజు భాగ వత పఠనం కొనసాగింది. పులివెందుల భాగవత భక్త సమాజం వారిచే గ్రామస్థుల సహాయ సహకారములచే వారం రోజులుగా భాగవత సప్త హ పఠనం నిర్వ హిస్తున్నారు. మంత్రపఠనం ఆలయం చుట్టూ కలశ ప్రదర్శన చివరిగా భాగవత భక్తులకు గ్రామస్తులు సన్మానం చేశారు. గ్రామస్థుల ఆధ్వర్యం లోభారీ ఎత్తున అన్నదానం కార్యక్రమం. జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న టాటా సుమో ఇద్దరు మృతి





ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్: ఓబుల వారి పల్లి మండల పరిధిలోని రెడ్డిపల్లి కట్ట చెరువు సమీపంలో కడప చెన్నై హైవే ప్రధాన రహదారిపై కోడూరు వైపు నుండి రాజంపేటకు వెళుతున్న Ap39AL0974 రాజంపేట నుండి వస్తున్న లారీ ఢీకొనడంతో ఘటనా స్థలంలోనే టాటా సుమో లో ఉన్న దిగువ రెడ్డిపల్లి అరుంధతి వాడకు చెందిన వెంకటేష్ 27 రాజంపేట రేణింతల గ్రామానికి చెందిన సుబ్బరాయుడు 26 అక్కడికక్కడే మృతి చెందారు పోలీసులు దర్యాప్తు నిర్వహించి మృతదేహాలను రైల్వే కోడూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఓబులవారిపల్లె సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిన్న పెద్దయ్య తెలిపారు స్థానిక సమాచారం మేరకు వివరాల్లోకెళ్తే వెంకటేష్ భార్య 9 నెలల నిండు గర్భవతి అని అలాగే సుబ్బరాయుడు భార్య గర్భవతి అని ఇటువంటి సమయంలో ఇలాంటి దుర్ఘటన చోటు చేసుకోవడంతో ఇరువురి కుటుంబాల్లో విషాదం చోటు చేసుకుంది అలాగే రైల్వే కోడూరులో పోస్ట్ మార్చురీ నందు కనీస వసతులు కూడా లేవని సంబంధిత మెడికల్ ఉన్నతాధికారులు కలుగజేసుకొని డీఫ్రిజిరేటర్ తదితర సంబంధిత వసతులను కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థుల ప్రతిభను అమ్ముతున్నారు

**స్వచ్ఛందంగా విద్యాసంస్థల బంద్**

**మండల ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి సాయి వెంకట్..**



వల్లూరు, మేజర్‌న్యూస్ : విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ వల్లూరు మండలంలో స్వచ్ఛందంగా విద్యాసంస్థల బంద్ విజయవంతమని వల్లూరు మండల ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి సాయి వెంకట్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి భారత దేశ సహజ సంపదను కార్పొరేట్ పరం చేసి చివరికి విద్యార్థుల ప్రతిభను అమ్ముకునే దిగజారుడు స్థాయికి చేరిందని అన్నారు, అందులో భాగంగానే నీట్ ఎగ్జాం నిర్వహించిన ఎన్‌టిఏ సంస్థ ప్రశ్నాపత్రాన్ని లీక్ చేసి 67 మంది విద్యార్థులకు ఆల్ ఇండియా ర్యాంక్ వచ్చే విధంగా 15 06 మందికి విద్యార్థులకు పరీక్ష సమయపాలన తక్కువ ఉండడం కారణంగా ఎన్‌టిఏ సంస్థ గ్రేస్ మార్కులు కలిపి చెప్పడం విడ్డూరంగా ఉందని అదే విధంగా నెట్ ఎగ్జాం రద్దు సిగ్గుచేటు అన్నారు, వెంటనే ఎన్టిఏ సంస్థ లైసెన్స్‌ను రద్దు చేయాలని ఉన్నత విద్యా ప్రమాణాలు కాపాడాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, దేశవ్యాప్తంగా మూసివేసిన ఉన్న ప్రభుత్వ పాఠశాలలను తిరిగి కొనసాగించాలి, యూనివర్సిటీ కేంద్రాలలో విద్యార్థుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని వెంటనే ఉపసంహరించుకోవాలని, పి.హెచ్.డి స్కాలర్లకు ఫెలోషిప్లు పెంచాలని మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్లు కొనసాగించాలని, డిమాండ్ చేశారు, అదే విధంగా బిజెపి ప్రభుత్వం గుజరాత్ మోడల్గా చూపిస్తున్న నేపథ్యంలో 11 సంవత్సరాలలో 11 పేపర్లు లీక్ చేసి 201 సభ్యుల పైన కేసు నమోదు చేసినట్టు ఆ యొక్క రాష్ట్ర శాసనసభ లో తెలపడం మరియు 15 రాష్ట్రాల్లో ఉన్నత విద్యకు సంబంధించిన పేపర్లు లీక్ కావడం మోడీ అత్యంత పితిపాత్రుడు సెకండరీ సర్వీస్ బోర్డు చైర్మన్ అశిత్ ఓరా లాంటి వాళ్ల రాజీనామా విద్యార్థుల ప్రతిభను అమ్ముకుంటున్న నేపథ్యం కనబడడం లేదా అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బిజెపి వైఖరి మార్చుకోకపోతే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి, పవన్, నవీన్, విష్ణు, ఎస్ ఎఫ్ ఐ నాయకులు రోని, పానీ, అఖిల్, మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు, తంబళ్లపల్లె మండలంలో గురువారం స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు స్థానిక అధికారులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్లు అనిల్ కుమార్, బ్రహ్మయ్య అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూజలు నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి ప్రాణాలు సైతం అర్పించిన అల్లూరి సీతారామరాజు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని అలాంటి దేశ నాయకుని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా చెప్పుకొచ్చారు. అదేవిధంగా తంబళ్లపల్లె మండలం లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో అధికారులు, విద్యార్థులు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకొని దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఆర్ఐ వీరాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, వెంకటరత్నమ్మ, గంగాద్రి, రమణ, భద్రయ్య, విశ్వం భరదర నాయుడు, శ్రీరాములు, మహీంద్రా తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరికి నివాళులర్పించని దౌర్భాగ్యం

**సిగ్గుచేటు అంటున్న సంఘసంస్కర్తలు**

ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్ : స్వతంత్ర సమరయోధుడు మన్నెం వీరుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా ఓబులవారిపల్లిలోని ప్రభుత్వ కార్యాలయాలలో కనీసం చిత్రపటానికి ప్రభుత్వ అధికారులు పూలమాలవేసి నివాళులర్పించలేదని నాటి మహనీయుల త్యాగాలకు దేశం కోసం అమరులైన మహామహులు అందించిన సేవలను కూడా స్మరించుకోలేనటువంటి దౌర్భాగ్య పరిస్థితులలలో ప్రభుత్వ మండల ప్రధాన కార్యాలయలు ఉండడం సిగ్గుచేటని పలువురు సామాజిక సంఘ సంస్కర్తలు ఇస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## విప్లవ వీరుడు అల్లూరి



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : విప్లవ వీరుడు సీతారామరాజు అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి చెప్పలి రాజారావు స్పష్టం చేశారు. గురువారము అల్లూరి సీతారామరాజు 127 జయంతి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు కడపలో రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు గారి 127వ జయంతిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా నిర్వహించడం జరిగినదన్నారు. బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగినది. బ్రిటీష్ అధికారులపై విప్లవానికి అల్లూరి సీతారామరాజు తెరదీశారు. బ్రిటిష్ అధికారులు తన ఉద్యమాన్ని మీరుగార్చి 1924 మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామ సమీపాన సీతరామరాజు స్వయంగా లొంగిపోవడం జరిగినది. అల్లూరి సీతారామరాజు ఆశించి కలలుగన్న స్వాతంత్ర్యం ఆయన ఆత్మ త్యాగం చేసిన 23 సంవత్సరాలకు ఆగస్టు 15 1947న భారత ప్రజలకు స్వాతంత్రము లభించినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నూర్జహాన్, ఇన్చార్జి ప్రిన్సిపల్ అబీబుల్లా, శివ హరి ప్రసాద్ రెడ్డి, శ్రీరాములు రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, చంద్రమౌళి, అమీరుల్లా ఖాన్, యోగేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు..!!

మొదటిపేజీ తరువాయి



తాసిల్దార్ అనిల్ కుమార్ గత నెల 25వ తేదీన సెక్షన-7 కింద నోటీసు జారీ చేశారు. అక్రమ నిర్మాణం తొలగించాలని నోటీసు ఇచ్చారు. సదరు మహిళ నోటీసు తీసుకోకపోవడంతో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి పునాదిపై రెవెన్యూ అధికారులు నోటీసు అంటించారు. ఈనెల 15వ తేదీలోగా అక్రమ నిర్మాణం తొలగించుకుంటే కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ నోటీసులో పేర్కొన్నారు.కాగా ఇంటి నిర్మాణం జరుగుతున్న పక్కనున్న కాలీ స్థలాన్ని తనకు పట్టా ఇచ్చారని ఆ స్థలంలో మరో వ్యక్తి ఇంటి నిర్మాణం ప్రారంభించాడని మహిళ రేణుక (40) పురుగుల మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడింది. ఈ స్థలంలోనే అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

**అవి ముమ్మాటికీ బోగస్ పట్టాలే: తహసిల్దార్ అనిల్ కుమార్**

ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ గోడలు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో కడుతున్న అక్రమ కట్టడాలు తొలగించాలి. అవి ముమ్మాటికీ బోగస్ పట్టాలే. అక్రమ కట్టడం తొలగించాలని నోటీసు జారీ చేశాం. ఈనెల 15వ తేదీలోగా అక్రమ కట్టడం తొలగించుకుంటే కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం.

**ప్రభుత్వ స్థలాలు పరిరక్షణకు కఠిన చర్యలు:** ప్రభుత్వ స్థలాలు, భూములు పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూములను, స్థలాలను అక్రమంగా స్వాధీనం చేసుకుంటే ఉపేక్షించం. ములకలచెరువు ఎంపీడీవో కార్యాలయం వద్ద కట్టడాలు నా దృష్టికి వచ్చింది. దీనిపై పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాను. తంబళ్లపల్లె నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, స్థలాలు ఆక్రమణపై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను. 2014లో భారీగా జారీ అయినట్లు నా దృష్టికి వచ్చింది. దీనిపై తగు చర్యలు తీసుకుంటాం.




సూర్య www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజయంగా నడుపబడుతున్న

సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, ప్రొద్దుటూరు క్రైం, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.

సంప్రదించాల్సిన నెంబర్లు :

9177345622, 9491490468

# గురుపౌర్ణమిని అరుణాచలానికి ప్రత్యేక బస్సులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : జూలై 20వ తేదీ గురు పౌర్ణమి సందర్భంగా అరుణాచలంకు వెళ్లే భక్తులు సౌకర్యార్థం గిరి ప్రదక్షిణ చేయుటకు ప్రత్యేక బస్సులు మదనపల్లి పట్టణం నుండి ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు రాజేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఈ గిరిప్రదక్షిణకు గాను ఒక్కొక్కరి రాకపోకలకు 800 రూపాయలు ఛార్జి చెల్లిస్తే సరిపోతుందన్నారు.అలాగే బస్సులోని భక్తులకి ఒకపూట ఉచిత భోజనం,వాటర్ బాటిల్,ఫ్రూట్స్,సౌకర్యం కల్పించబడునని చెప్పారు. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు గిరి ప్రదక్షణ,దైవపూర్తి చేసుకొని తిరిగి సురక్షితంగా స్వస్థలానికి చేర్చడం జరుగుతుందన్నారు.మదనపల్లె పట్టణం సొసైటీ కాలనీ శ్రీరాముల వారి ఆలయం దగ్గర నుండి 20వ తేదీ ఉదయం 8 గంటలకు బస్సు బయలుదేరునని పేర్కొన్నారు. 21వ తేదీ ఉదయం 6 గంటలకు తిరిగి మదనపల్లికి చేరుకోవడం జరుగుతుందని వెల్లడించారు. టికెట్లు అవసరమైన వారు రాజేంద్ర 8985723376 మొబైల్ నెంబరును సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని అరుణాచలేశ్వర శివభక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయండి : డిఎల్‌పిఓ పార్వతి



నందలూరు మేజర్ న్యూస్ మంచి సరఫరా చేస్తున్న ట్యాంకులలో క్లోరి నేషన్ వేసి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాజంపేట డివిజనల్ పంచాయతీ అధికారిని పార్వతి అన్నారు. గురువారం నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని పలు మంచినీటి ఉపరి తల ట్యాంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ట్యాంకులు శుభ్రంగా ఉంచాలని ప్రజలకు సరఫరా చేసే నీరు పరిశుభ్రంగా అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయ సర్పంచ్ జంబు సూర్యనారాయణ. కార్యదర్శి శ్రీని వాసులు సిబ్బంది పాల్గొన్నారు.

# అస్పిరేషన్ బ్లాక్ సంపూర్ణత అభియాన్‌పై సమీక్ష



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ మండల తహశీల్దార్ కార్యాలయంలో పది డిపార్టుమెంట్ల ఆధ్వర్యంలో అస్పిరేషన్ బ్లాక్ సంపూర్ణత అభియాన్ లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వామా పీడి మద్ది లేటి మాట్లాడుతూ ఈ కార్యక్రమం మూడు మండలాలలో ఆరు అంశాలపై జరుగుతున్న దని ఇందులో 10 శాఖలకు సంబంధించిన అధికారులు ఉంటారని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయం, వెలుగు, ఐసిడిఎస్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలలో సమ్మేళత విభాగాలను చర్చించుకున్నట్లు వారు తెలిపారు. ఇందులో సంపూర్ణత అభియాన్ ద్వారా ఎన్నో ముఖ్యాంశాలను పొందుపరస్తారని అన్నారు. కార్యక్రమం లో జడ్పీటీసి పాలకోట రత్నమ్మ, సర్పంచ్ శివయ్య, ఎంపీటీసీ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో యుబపి ఆర్‌డి నాగార్జున సిడిపిఓ సౌభాగ్యమ్మ, ఉపాధి హామీ ఏపీవో ఉమామహేశ్వరరావు, వెలుగు రవి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి రమేష్, వ్యవసాయ అధికారి సుధాకర్, హెల్త్‌డిపార్మెంట్ డాక్టర్ బ్రహ్మకుమారి పాల్గొన్నారు.

## నేటి నుండి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నందలూరు మేజర్ న్యూస్ నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ, అరవపల్లి లోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దివంగత తుంటి యానాదయ్య, సరోజమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుంటి నందా యాదవ్ ఆధ్వర్యంలో నందలూరు ప్రీమియర్ లీగ్ 9 వ సీజన్ నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల స్థాయిలో హార్డ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ జూలై 5 వ తేదీ గురువారం నుండి నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్ పల్లె గ్రీష్మంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఈ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన వారికి మొదటి బహుమతి కింద 40వేల రూపాయలు, ద్వితీయ బహుమతి కింద 25వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# చిన్నారుల జీవితాల్లో ఆనందం నింపుతున్న ఎంపీ ఆనందన్



మదనపల్లె,మేజర్ న్యూస్ : నిస్వార్ధ సేవలకు ప్రతిరూపంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ తమ సేవలను అందిస్తూ ప్రజల ఆధరాభిమానాలను చురగొంటోంది. సమాజంలో తల్లితండ్రులు లేక నిరాధరణకు గురైన పిల్లల కళ్లల్లో ఆనందాన్ని చూడటమే ధ్యేయంగా వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలనే ఆశయంతో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించారు ఆనందన్. గురువారం స్థానిక దేవత నగర్‌లోని ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆనందన్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. సంస్థకు ఎలాంటి సొంత భవనం లేకున్నా,నిధుల కొరత వెంటాడుతున్న దాతలు సహకారంతో నిర్విఘ్నంగా సంస్థ సేవలను ముందుకు తీసుకు వెళ్తున్నారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు పిల్లలు సుమారు 80 మంది చిన్నారులకు ఆశ్రయం కల్పిస్తూ ఉచితంగా చదువు నేర్పుతున్నారు. ప్రభుత్వం తమ సేవలను గుర్తించి నిధులు మంజూరు చేస్తే మరిన్ని బాధ్యతలతో సేవలందిస్తామని పేర్కొంటున్నారు. కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు, జనరల్ సెక్రెటరీ కవితా రాణి, ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమ్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.కృష్ణ చరణ్, దాతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం భాకరాపేట సమీపాన ఉన్న పోలీస్ పటాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పటాలయం అడిషనల్ కమాండెంట్ డి.నాగేశ్వరప్ప అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అడిషనల్ కమాండెంట్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర చరిత్రలో అల్లూరి సీతారామరాజు మహోజ్వల శక్తి అని సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు కేవలం 27ఏళ్ల వయసులో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఢీకొన్న మహోన్నతమైన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెడ్ జయప్రసాద్ ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు

# అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ పులివెందుల పురపాలక సంఘంలో గురువారం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శ్రీ అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ డా.వి. వరప్రసాద్, వైస్‌చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, కమిషనర్ రమణారెడ్డి మున్సిపల్ సిబ్బందితో కలిసి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ అల్లూరి సీతా రామరాజు భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహాశక్తి కలవాడు. ఇతడు జరి పిన సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనం అని, మన్యం వాసులు తమ హక్కుల కోసం పోరాటంలో వారికి మనోధైర్యం నిం పిన వాదని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రెండవ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్, లక్ష్మీ పసన్న, కాంతమ్మ, గుల్జార్ బేగం, పురుషోత్తం డేనియల్, బొట్టుబాలుడు, వైకాపా నాయకులు మస్తాన్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో అమరుడు అల్లూరి సీతారామరాజు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలోని రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయంలో గురువారం అల్లురిసీతారామరాజు 127 వజయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పులమాలతో అలంకరించిన నివాళులర్పించారు. కార్యక్రమంలో కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్య దర్శి జింకా సుబ్రమణ్యం ముఖ్య అతిధిగా విచ్చేసి ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1897లో జన్మించిన అల్లూరి సీతారామరాజు 27 సంవత్సరాలే జీవించినా సాటి లేని పోరాటం ద్వారా మన్యం వీరుడుగా విప్లవ జ్యోతిగా ఖ్యాతి ఘటించారన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ రాజశేఖరరాజు, అధ్యాపకుడు పి. శివ శంకర్, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాంసాహెబ్, రవిబాబు. విద్యార్థులు పాల్గొన్నారు.

# బోలె బాబాను అరెస్టు చేయాలి



జమ్ములమడుగు మేజర్ న్యూస్ రూరల్: జమ్మలమడుగు సిపిఎం కార్యదర్శి జి ఏసుదాసు నాయకులు దాసరి విజయ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ అత్రాస్ జిల్లా పుల్రై గ్రామంలో సూరత్ సింగ్ (అలియాస్) బోలె బాబా సత్సంగ్ పేరుతో నిర్వహించిన ఆధ్యా త్మిక సభలో బోలె బాబా ప్రసంగం అనంతరం బోలె బాబా నడిచిన పాదాల కింద మట్టిని తీసుకోవాలని సత్సంగుకు వచ్చిన ప్రజలు తోపులాట గుర్తై 125 మంది మరణించారు మృతులలో ఎక్కువమంది ఆడవారు చిన్న పిల్లలు ఉండడం బాధాకరమని అన్నారు ఈ విషా దానికి కారకులైన ప్రధాన కార్యనిర్వా హకుడు బోలెబాబాను వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం డిమాం డ్ చేస్తుందని అన్నారు మృతుల కుటుంబాలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించడం దుర్మార్గమని అన్నారు ఒక మనిషి ప్రాణం రెండు లక్షలకు వెలకట్టడం ఆరాష్ట్ర ప్రభుత్వానికి తగదని అన్నారు. వెంటనే మృతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి పది లక్షల రూపాయలు యూపీ ప్రభుత్వం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు వెంటనే బోలె బాబాను అరెస్టు చేయాలని ఇలాంటి ఆధ్యాత్మిక గురువుల పైన వారి మఠాలపైన దాడులు నిర్వహించి ఆ రాష్ట్ర ప్రభుత్వం మఠాలన్ని టిని స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదాము, దివాకర్, ఏ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంతో యువకుడు మృతి



వీరబల్లి, మేజర్ న్యూస్ మండలంలోని తాటికుంటపల్లి పంచాయతీలో పిచ్చిగుంటపల్లికి చెందిన కత్తి వెంకటరమణ (28), బుధవారం రాత్రి కరెంటు తీగ తగిలి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. తాటికుంటపల్లి సమీపంలో తాటికుంటపల్లికి చెందిన మోటకట్ల బాబు, రామ్మోహన్ రెడ్డి అనే వ్యక్తులు కలిసి అడవి ప్రాంతంలో తోటల వద్ద అడవి పందుల కోసం కిలోమీటర్ కరెంటు వైర్ లాగి రాత్రంతా ఉంచడం జరిగిందని గ్రామస్తులు తెలుపుతున్నారు. అదే సమయంలో వెంకటరమణ అతనితో పాటు మోహన్ భాస్కర్ రమేష్ కలిసి అడవి జంతువుల కోసం వేటకు వెళ్లారు. ఈ నేపథ్యంలో వెంకటరమణ అనే వ్యక్తి అక్కడ తీసిన కరెంటు వైర్ ను గమనించ కుండా పోవడంతో అక్కడ తీసిన కరెంటు వైర్ తగులుకొని అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. అతనితోపాటు వెళ్లిన వ్యక్తులు అది గమనించి వెంటనే గ్రామంలోనికి వచ్చి వారి కుటుంబ సభ్యులకు తెలిపారు ఆ సమయంలో హుటాహుటిన వారు వెళ్లి మరణించిన వెంకటరమణ చూసి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారాన్ని చేరవేశారు. సమాచారం మేరకు పోలీసులు వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి వెంకటరమణ మృత దేహాన్ని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతునికి భార్య సంవత్సరం వయసుగల కుమారుడు కలరని బంధువులు తెలిపారు. స్థానిక సమాచారం మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. కరెంటు తీసిన వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి




పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.బి. శ్రీనివాసులు మాట్లాడుతూ అల్లూరి సీతా రామరాజు భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహాశక్తి కలవాడు.ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనం అని వివరించాడు. వైస్ ప్రిన్సిపల్ ఎల్ .సుధీర మాట్లాడుతూ మన్యం వాసులు తమ హక్కుల కోసం పోరాటంలో వారికి మనోధైర్యం నింపాడని దురా అలవాట్లు దూరం చేసుకోవడానికి ప్రోత్సహించాడని వివరించారు. డాక్టర్. సి . బాలనారాయణ మాట్లాడుతూ శ్రీ రామరాజు చరిత్రను వివరించాడు. ఎన్.ఎస్.ఎస్ పిఓ డాక్టర్ యు. శ్రీనిత మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు వంటి అంకుటిత సాహసము, త్యాగదీక్ష ,ఏక్రాగ్రత మనము అలవర్చుకోవాలని వివరించారు. డాక్టర్ ఎస్. సుగుణ, డాక్టర్ .కె. విజయలక్ష్మి, ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఈ నెల 7న అజ్మత్ ఏ ముహర్రం ఆల్ హారామ్ సమావేశం



కడప కల్చరల్ మేజర్ న్యూస్ : ఇస్లామిక్ నూతన సంవత్సర జల్సా ముహర్రం యొక్క ప్రాధాన్యత కడప జిల్లా ముస్లింలందరికీ ఆదివారం 7వ తేదీన మగ్రిబ్ నమాజు అనంతరం మౌలానా సయ్యద్ దావూద్ బాషా బాఖ్వీ సాహిబ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం మంగళవారం తెలియజే యడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బెంగళూరు నుండి స్పీకర్ హాజ్రత్ మౌలానా పి ఎం ముజామ్మిల్ సాహెబ్ రసీద్ హాజరై ప్రసంగిస్తారు.ఈ కార్యక్రమంలో ముహమ్మద్ బాషా సాహిబ్ నిజామీ ఇమామ్, ఖతీబ్ ఖాజీ అబ్దుల్ రెహమాన్ మసీదు కడప సాత్ రోడ్ మసీదు కడప సంరక్షకుడు అల్హాజీ అబ్దుల్ హక్ సాహిబ్ ఆహ్వానం పలికిన సమావేశానికి ముస్లింలం దరూ హాజరై విజవంతం చేయాలనికోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో కోటేశ్వరరావు



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు బాలికల పాఠశాలను గురువారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో కోటీశ్వరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల వసతి సౌకర్యాలను మధ్యాహ్నం భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రమైన పరిసరాల్లో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. మరుగుదొడ్లు త్రాగునీరు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని హెడ్మాస్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అల్లా బకాష్ ఇంజనీర్ అసిస్టెంట్ రమేష్ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బలిజ కాప్స్ రాక్స్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వంగవీటి మోహనరంగా జయంతి ఉత్సవాలు




బద్వేలు, మేజర్‌న్యూస్: బలిజ కాప్స్ రాక్స్ వారి ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా మరియు అల్లూరి సీతారామరాజు ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు బద్వేలు మున్సిపాలిటీలోని నెల్లూరు రోడ్ లో ని రాయల్ సర్కిల్ వద్ద కె. ఆర్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 77వ జయంతి, అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు వంగవీటి మోహన రంగా మరియు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలభిషేకం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఎంతో పేరు గడించాన్నారు,అన్ని కులాలకు ఆశాకిరణంగా వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేశారన్నారు అన్ని వర్గాల కులమతాల ప్రజలను కలుపుకొని వెళ్లి పోరాట యోధుడిగా ఎదిగిన వ్యక్తి అని కొనియాడారు అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల పార్టీలకు చెందిన నాయకులు,వికలాంగులు, బడుగు బలహీన వర్గాల వారి వృద్ధులు తదుపరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు ఇత్తనాలు అమ్మాలి

### విత్తనాలు పురుగుల మందులు తనిఖీలో కడప ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ రెడ్డి



కమలాపురం, మేజర్ న్యూస్ : రైతులకు ఎరువులు పురుగుల మందులు నాణ్యమైనవి అమ్మాలని కడప ఇన్చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ రెడ్డి అన్నారు, గురువారం కమలాపురం మండలంలోని ఎరువులు విత్తనాలు పురుగులు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి తో కలిసి తనిఖీ చేసిన కడప ఇన్చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందుల దుకాణదారులు రైతులకు నాణ్యమైన మరియు అనుమతి గల విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులను మాత్రమే అమ్మాలని తెలిపారు, మండలంలోని ప్రతి దుకాణదారుడు నిబంధనలకు లోబడే ఎరువులు విత్తనాలు, పురుగుమందుల, అమ్మకాలను జరపాలని సూచించారు, ఎం.ఆర్.పి ధరలకు లోబడే అమ్మాలని అన్నారు, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకొంటామని తెలియచేసారు, అలాగే స్టాక్ రిజిస్టర్లు మరియు ధరల పట్టిని పరిశీలించారు, రైతులు కూడా కొన్న ఎరువులు, విత్తనాలు మరియు పురుగు మందులకు తప్పనిసరిగా రసీదులు పొందాలని తెలిపారు, అనుమతి ఉన్న దుకాణదారుల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలనీ రైతులకు సూచించారు, పలు రికార్డులను పరిశీలించి డీలర్స్ కు తగు సూచనలు సలహాలు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మండలంలోని డీలర్స్ తదితరులు పాల్గొన్నారు..

## విశ్రాంత ఉపాధ్యాయులకు ఘన సత్కారం



రాజంపేట, మేజర్‌న్యూస్: కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘ (కే.ఈ. డబ్ల్యూ.ఏ.) ఆత్మీయ సమావేశం బుధవారం సాయంత్రం మన్నూరులోని తోట కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల పదవీ విరమణ గావించిన విశ్రాంత ఉపాధ్యాయులు నీలి రామకృష్ణయ్య, అరవ ఉమామహేశ్వర్‌లను సంఘ బాధ్యులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం (కే.ఈ.డబ్ల్యూ.ఏ.) జిల్లా అధ్యక్షులు పరశురాం, గౌరవ అధ్యక్షులు సంభావు వెంకటరమణ, నియోజకవర్గ అధ్యక్షులు కోనేశెట్టి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అల్లం అశోక్ కుమార్ సంఘ బాధ్యులు రామాంజనేయులు, సతీష్, అల్లం సుబ్రహ్మణ్యం, పసుపులేటి నరసింహులు, గంగనపల్లి వెంకటరమణ, పి.సి. నరసింహమూర్తి, నాయుడోరి శ్రీనివాసులు, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, ప్రమీల, శిరీష, గోవిందమ్మ, భారతి, మాధురి, సుగుణావతి, లక్కాకుల శ్రీనివాసులు, బొక్కు శ్రీనివాసులు, సురేంద్ర, అరవ మోహన్ రావు, ఈశ్వరయ్య, నీలి రవీంద్ర, భరత్, ఆలం చంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ కాపు ఉద్యోగుల సంక్షేమం కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో నిర్వహించనున్న కాపు ఉద్యోగుల విస్తృతస్థాయి సమావేశాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విభాగాలలో పనిచేసే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు ఐకమత్యంతో కదలిరావాలని వారు కోరారు.

## విశ్రాంత ఉపాధ్యాయురాలు చెప్పల్లి సుభాషిణి మృతి

### వందలాది మందికి విద్యాబుద్ధులు నేర్పిన మహనీయురాలు



కమలాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలో వందలాదిమందికి విద్యాబుద్ధులు నేర్పిన విశ్రాంత ఉపాధ్యాయురాలు చెప్పలి సుభాషిణి బుధవారం సాయంత్రం ఆకస్మికకంగా మృతి చెందారు. గత కొంత కాలంగా సుభాషిణి అనారోగ్యానికి గురై హైదరాబాదులో చికిత్స తీసుకున్నారు. ఎంతోమందికి విద్యాబుద్ధులు జ్ఞానం ఉద్బోధించిన సుభాషిణి మృతి పట్ల కమలాపురం ప్రాంతంలోని అనేకమంది ఉపాధ్యాయులు విశ్రాంత ఉపాధ్యాయులు నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో దాదాపు 35 సంవత్సరాల పాటు ఉన్నతమైన సేవలందించిన సుభాషిణి మృతి కమలాపురం ప్రాంతానికి తీరని లోటని ఈ ప్రాంతంలో అనేక మంది పేర్కొంటున్నారు. పదవి విరమణ అనంతరం ఆధ్యాత్మిక సేవలో ఆమె ఎక్కువగా గడిపారు.సుభాషిణి భర్త లక్ష్మీ నరసయ్య కమలాపురం పట్టణంలో మొట్ట మొదటిసారిగా ఫోటో స్టూడియో పెట్టిన వ్యక్తి గా పేరుంది. స్టూడియో స్వామిగా ఆయనకు సైతం కమలాపురం ప్రాంతంలో మంచి పేరుంది. వీరికి ఒక కుమారుడు పవన్ ఉన్నారు ఆయన హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలో పనిచేయుచున్నారు. సుభాషిణి మృతి విషయాన్ని తెలుసుకున్న వెంటనే వైయస్సార్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ హైదరాబాదుకు వెళ్లి కమలాపురం ప్రాంతంలోని విశ్రాంత గణిత ఉపాధ్యాయుడు సాయినాథ్ శర్మ సోదరుడు శివరామ శర్మతో కలిసి సుభాషిణి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాషిణి తమకు పిన్ని అవుతుందని ఆమె మృతి తమకు తీరని లోటు అన్నారు ఎంతో విలువలు కలిగిన మార్గదర్శకురాలు తమ కుటుంబాలకు పెద్దదిక్కుగా సలహాలు సూచనలు ఇచ్చే ఆమె మృతి మాకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందన్నారు. ఆమె ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించాలని కోరారు..

# ప్రతి ఒక్కరికి బీసీజీ టీకా అవసరం... డాక్టర్ మునికుమార్



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: బిసి జి టీకా ప్రతి ఒక్కరి కి భవిష్యత్తులో సంజీవినలా పనిచేస్తుందని కోసువారిపల్లి డాక్టర్ ముని కుమార్ తెలిపారు. గురువారం మండలంలో సచివాలయాల పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో బి సి జి టీకా కార్యక్రమం ముమ్మరంగా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం బి సిజి టీకా ఎంతో ఉపయోగకరమని దీంతోపాటు 60 ఏళ్లు పైబడిన వారు క్షయ వ్యాధి నివారణతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మారుమూల గ్రామాల్లోని ప్రజలు వర్షాకాలం దృశ్య డయేరియా నివారణ చర్యలపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ బి సి జి వ్యాక్సిన్ 60 ఏళ్ల పైబడిన వారు గతంలో క్షయ వ్యాధి బారిన పడినవారు వారి సన్నిహితులు కచ్చితంగా వేసుకోవాలని సూచించారు. గురువారం మండల వ్యాప్తంగా 156 మంది కి బీసీజీ వ్యాక్సిన్ వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో హెల్త్ అసిస్టెంట్ కృష్ణనాయక్, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ కు మద్దతు తెలిపిన విద్యార్థి సంఘాలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించడంతో పాటు నీట్, నెట్ లీక్ కు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ గురువారం విద్యార్థి సంఘనాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన దేశవ్యాప్త బంద్ విజయవంతమైంది. పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాల, జూనియర్, డిగ్రీ కళాశాలలు, పాఠశాలలను అన్నీ తిరుగుతూ విద్యార్థి సంఘాల నాయకులు విద్యా సంస్థలను మూసివేయించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థిసంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, నీట్, నెట్ లీకుకు కారణమైన ఎన్టీఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం ఇవ్వాలని, కేంద్ర విద్యాశాఖమంత్రి రాజీనామ చేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్యాహక్కులను కాలరాస్తూ, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తోందన్నారు. పాఠశాలల మూసివేతను ఆపాలని, యూనివర్సిటీల్లో విద్యార్థులపై అక్రమ కేసులు ఆపాలన్నారు. నీట్ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించక పోవడం దారుణమన్నారు. అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్, డివైఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు ప్రేమ్, రాయలసీమ విద్యార్థి సంఘం నాయకురాలు హరిత, పీఎస్వీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు జగన్, ఏఐఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ నాయకుడు ప్రేమ్, జాకీర్, లింగమయ్య, ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో చెట్లు నాటిన మండల బిజెపి అధ్యక్షుడు కూన ఈశ్వర్ రెడ్డి..



వల్లూరు మేజర్‌న్యూస్ : అమ్మ పేరు మీద ఒక చెట్టు అని దేశ ప్రధాని మోడీ పిలుపుమేరకు చెట్లు నాటిన వల్లూరు మండల బిజెపి అధ్యక్షుడు కూన ఈశ్వర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన వివరాల మేరకు కమలాపురం బిజెపి కన్వీనర్ గుత్తిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో, రోడ్డు వారన చెట్లు నాటడం జరిగిందని మండల బిజెపి అధ్యక్షుడు కూనా ఈశ్వర్ రెడ్డి అన్నారు, దేశాభివృద్ధికి మోడీ కష్టపడుతున్నారన్నారు, ప్రపంచ స్థాయిలో పోటీపడేటట్టుగా దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ఆయన అన్నారు, ప్రపంచ స్థాయిలో అభివృద్ధి దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉండాలన్నదే ఆయన లక్ష్యం అన్నారు, ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, జనరల్ సెక్రెటరీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## మద్యం సేవించి డ్రైవ్ చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



చిన్నమండెం మేజర్‌న్యూస్ : చిన్నమండెం మండలంలోని దేవగుడిపల్లి పంచాయతీలో డ్రింక్ అండ్ డ్రైవ్ భాగంగా పోలీసులు వాహనాలను తనిఖీలు చేస్తుండగా డ్రింక్ అండ్ డ్రైవ్ సేవించి ద్విచక్ర వాహనం నడుపుతున్న దేవ గుడి పల్లికి చెందిన యువకుడి, తగిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి తరువాత కేసు నమోదు చేయడం జరిగినది. పోలీసులు తెలిపారు.

## చెన్నూరులో ఘనంగా మోహన్ రంగా జయంతి వేడుకలు




చెన్నూరు మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని చెన్నూరు టౌన్ లో చెన్నూరు మండల జనసేన అధ్యక్షులు అద్దంకి విశ్వనాథ్ రాయల్ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 77వ జయంతి సందర్భంగా ముందుగా ఆయన చిత్రపటానికి స్థానిక యువకులతో కలిసి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు విశ్వనాథ్ రాయల్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం రంగా పోరాటాలు చేశారని, పేదల కోసమే తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. రాజకీయంలో అత్యంత శక్తివంతంగా ఎదిగిన వంగవీటి మోహనరంగా కాపునాడు అనే ర్యాలీ ఆయనను కాపుల నాయకుడిగా ప్రకటించిందని. ఆ సమయంలో రంగా జైలు ఉన్నారని విజయవాడలోని పేదల కోసం దీక్ష చేస్తున్నాం రంగాని దీక్షాశిభిరంలోనే హత్య కాబడ్డారన్నారు. రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన అందించిన సేవలను స్మరించు కున్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు మురళి ,యశ్వంత్ రాయల్, సాయికుమార్, భరత్ కుమార్ రెడ్డి, శివ, సురేంద్ర రాయల్ పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ జయప్రదం




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్ష నిర్వహించడంలో విఫలమైందని ఎన్నో అవకతవకలతో బాధ్యత రహితంగా పరీక్షలు నిర్వహించడం ఎంతో బాధాకరం అని, నీట్ పరీక్ష లో జరిగిన అవకతవకలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా సిగ్గు వదిలి నీట్ పరీక్షపైన సమగ్రమైన విచారణ జరిపి నిందితులకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా నీట్ ఎగ్జామ్ రాసిన బాదితులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, ఎన్టిఏ లాంటి అసమర్థత సంస్థలను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహించారు. నీట్ లాంటి పేదలకు ఊరట కలిగించే పరీక్షలను ఇలా అవకతవకలతో జరపడం ప్రభుత్వాలకు సిగ్గుచేటని, అదేవిధంగా అధికారంలోకి వస్తే కేంద్రం మెడలు వంచుతాం అనే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ఇప్పుడు తను చేస్తున్న పనులకు సంబంధం లేదని, అలాగే నీట్ పరీక్ష పై ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క మాటైనా మాట్లాడిన పాపాన పోలేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమగ్ర విచారణ జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నీట్ పరీక్షను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో నిర్వహించుకునే విధంగా జీవోలను పాస్ చేయాలని డిమాండ్ చేశారు .ఈ బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎస్ఎఫ్ఐ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, సుమంత్, నాని, కిషోర్, సిద్ధు,వంశీ, చారీ, సుభాన్, హరి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# హెూటల్లో పరిశుభ్రత పాటించాలి

## పట్టణంలో పలు హెూటల్ తనిఖీ



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్టాప్ డయేరియా ప్రోగ్రాం లో భాగంగా పులివెందుల పట్టణంలోని హెూటళ్లను కమిషనర్ జి రమణారెడ్డి తనిఖీ చేయడమైనది ఇందులో పట్టణంలో ఉన్న అన్ని హెూటల్లో పరిశుభ్రంగా ఉంచాలని కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించాలని హెూటల్లో పనిచేసే వ్యక్తులు పరిశుభ్రంగా ఉండి ఆహారాన్ని తయారు చేయాలని కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించాలని శుభ్రమైన ఫిల్టర్ నీటిని మాత్రమే వినియోగించాలని మరియు కస్టమర్లకు అందించాలని హెూటల్ కి వచ్చి కస్టమర్లకు చేతులు శుభ్రం చేసుకొనుటకు కావలసిన సోప్ ఆయిల్ ను అందుబాటులో ఉంచుకోవాలని హెూటల్ యజమానులకు తెలియజేయడమైనది అలాగే పట్టణంలోని హెూటల్ ను సందర్శించి వారు తయారు చేస్తున్న ఆహార పదార్థాలను తనిఖీ చేసి చెడిపోయిన ఆహార పదార్థాలను తీసివేసి వారికి మూడు వేల రూపాయలు జరిమానా విధించడం అయినది ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ టి మురళీధర్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏకనాథ్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.